KSR02B120c
ENTERED
కథా నిలయం
శ్రీకాకుళం

ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం
మే 08, 2016

అనుష్కాంతం

అల్లో.. మామిడి పళ్ళో..!



రీల్‌పై రియల్ ప్లేయర్లు



సినిమా నటులు వారికి పరిచయం లేని వృత్తికి సంబంధించిన పాత్రల్లో ఒదిగిపోతుంటారు. హాకీ క్రీడాకారిణిగా అలియా భట్ నటిస్తున్న 'ఉడ్‌తా పంజాబ్' చిత్రంలోని ఓ పాట చిత్రీకరణకు మాత్రం సహక్రీడాకారిణులుగా నటులు కాకుండా అసలైన క్రీడాకారిణులే నటించారు. ముంబయిలోని వివిధ కాలేజీలకు చెందిన ఈ అమ్మాయిలందరూ హాకీ ఆటలో ఆరితేరిన వారే. అలియా ఇప్పటికే 'ఉడ్‌తా పంజాబ్' కోసం హాకీ క్రీడలో శిక్షణ పొందుతున్న ఈ ముంబయి అమ్మాయిల నుంచీ ఎన్నో మెలకువల్ని నేర్చుకుంది. చిన్నతనంలో ఫుట్‌బాల్, హ్యాండ్‌బాల్ క్రీడల్లో ప్రవేశం ఉన్న అలియాకి హాకీ మాత్రం కష్టంగానే అనిపించిందట.

అక్షయ్ ఐపియస్ షో

బాలీవుడ్‌లో ఫిట్‌నెస్‌పై శ్రద్ధ చూపేవారు చాలా మందే ఉన్నా 50ల్లోనూ ఫిట్‌నెస్‌తో యంగ్‌గా కనిపించే హీరో అక్షయ్. కరాటే, బాస్కెట్ బాల్, కిక్‌బాక్సింగ్, స్విమ్మింగ్‌లో ఆరితేరిన అక్షయ్ తన కొత్త చిత్రం 'రుస్తుం' షూటింగ్‌లో ఈ నైపుణ్యాలన్నీ జోడించి అద్భుత నటన కనబరుస్తున్నాడు. హైద్రాబాద్‌లో జరుగుతున్న ఈ చిత్రం షూటింగ్‌లో భాగంగా విరామ సమయంలో ఇటీవల ఐపియస్ అధికారులుగా నియామకాలందుకున్న వారితో కలసి తన మార్షల్ ఆర్ట్స్‌ని ప్రదర్శించాడు. ఓ ఐపిఎస్ అధికారితో యుద్ధకళలో పోటీ పడటాన్ని చూసిన అధికారులు నోరెళ్ళబెట్టారు.

మేరీ కోమ్‌గా నేనే..

ప్రముఖ బాక్సర్ మేరీ కోమ్ జీవిత కథాంశంగా వచ్చిన 'మేరీకోమ్' (2014) చిత్రంలో ఆమె పాత్రలో ప్రియాంకా చోప్రా నటించారు. ప్రియాంక కనబరిచిన అద్భుత నటనతోపాటు ఆమె బాక్సింగ్ పోరాట దృశ్యాలు కూడా రియల్ మేరీకోమ్‌ను తలపించాయి. ఆ పాత్రకు న్యాయం చేసిందని మేరీకోమ్ కూడా ఆ మధ్య అభిప్రాయం వెలిబుచ్చింది. ఈ సినిమా సీక్వెల్ మేరీకోమ్-2ని ఎవరైనా తీస్తే మాత్రం ఈసారి తనే నటిస్తానని మేరీకోమ్ ఓ ఇంటర్వ్యూలో తన మనసులో మాట బయటపెట్టింది. సొంత కథలోనే కాదు మాంచి యాక్షన్ సినిమాల్లోను మేరీకోమ్ నటిస్తే ఆ సినిమాకు అదో హైలెట్ కూడా అవుతుంది.

KSR02B120
కథా నిలయం శ్రీకాకుళం
ENTERED

సందర్భం

అనాకారి అమ్మ

ఆ పిల్లవాడికి అమ్మ పొడే గిట్టదు. అమ్మ మాటే పడదు. అమ్మ తన కంటికి కనిపించకుండా 'పోతే' బాగుండనుకునేవాడు. అలాంటి వాడు తల్లికి దూరంగా వెళ్లి... పట్టుదలతో చదివి పెద్దవాడై మంచి స్థాయికి చేరుకుంటాడు. భార్యా బిడ్డలతో సంతోషంగా వున్న సమయంలో ... తల్లి అతని ఇంటికి వచ్చి తలుపు తడుతుంది. ఆమెను చూసిన పిల్లలు నవ్వి గేలిచేస్తారు. అప్పుడామెను కోప్పడి వెళ్లిపొమ్మంటాడు కొడుకు. ఆ తర్వాత తల్లి గురించి ఒక నిజం తెలిసి గుండె పగిలేలా ఏడుస్తాడు. ఇంతకీ ఏమిటా నిజం? అసలు అతను తల్లిని అంతగా ఎందుకు అసహ్యించుకున్నాడు?

శ్యామ్ అప్పుడు స్కూల్లో చదువుకుంటున్నాడు. ఆ పసివాడికి ఈ ప్రపంచంలో తనకంటూ వున్నది తల్లి ఒక్కటే. తండ్రి పసితనంలోనే చనిపోయాడు. తల్లి పంచప్రాణాలు వాడి మీదే పెట్టుకుని బతికేది. చిన్నారికి ఇంత చిన్న దెబ్బ తగిలినా ఆకులా వణికిపోయేది. కొడుక్కి ఏలోటూ రాకుండా చూసుకోవడానికి స్కూల్లో పిల్లలకు అన్నం వండిపెట్టేది. అలాంటి తల్లంటే శ్యామ్‌కు మాత్రం చెప్పలేనంత అసహ్యం. కారణం ఆమెకు ఓ కన్ను లేకపోవడంతో అనాకారిగా వుండడమే. ఓసారి అత్యవసరమై పిల్లవాడి తరగతికెళ్లిన ఆమెను చూసి తోటి విద్యార్థులు నవ్వుతారు. వెక్కిరిస్తారు. దాంతో ఆమె మీదున్న అసహ్యం మరింతగా పెరిగిపోతుంది. కోపంగా ఇంటికొచ్చి... 'అసలు నువ్వు క్లాసులోకి ఎందుకొచ్చావు?' అంటూ ఏడ్చి నానా గొడవ చేసి తిండి తినకుండా నిద్రపోతాడు. కొడుకు తినకపోయేసరికి ఆమె కూడా ఖాళీ కడుపుతోనే నిద్రపోతుంది. మరునాడు లేవగానే తల్లి దగ్గరకెళ్లి...'నువ్వు చచ్చిపోతేనే నేను సంతోషంగా వుంటాను. అసలు నువ్వు నాకంటికి కనిపించకుండా వున్నా ఆనందంగానే వుంటాను' అంటూ బయటికెళ్లిపోతాడు. అలా వెళ్లిన వాడు...తను కోరుకున్న విధంగా బతికేందుకు హాస్టల్‌లో చేరిపోతాడు.

క్లాసులో చురుగ్గా, మంచి మార్కులు సంపాదించి ఎప్పుడూ నెం.1 విద్యార్థిగా నిలిచేవాడు. మంచి ఉద్యోగం సంపాదించి సింగపూర్ వెళ్లిపోతాడు. అక్కడే పెళ్లి చేసుకుని భార్య బిడ్డలతో, అందమైన ఇంట్లో, సకల సౌకర్యాలతో ఆనందంగా వున్న సమయంలో... ఓరోజు ఇంటి తలుపు కొడ్తారెవరో...!

ఎవరో నేను చూస్తానంటే నేను చూస్తానంటూ ఇద్దరు పిల్లలూ పోటీలుపడి తీస్తారు. తీరా చూస్తే ... ఒంటి కన్నుతో...అనాకారిగా వున్న వృద్ధురాలు. ఆమెను చూసి చిన్నవాడు ఏడ్పు లంకించుకుంటే...పెద్ద పాప ఎగతాళిగా నవ్వుతుంది. దాంతో 'ఎందుకొచ్చావ్ ఇక్కడికి? ఎవరు రమ్మన్నారు?' అంటూ కోపంగా అరిచేస్తాడామె మీద. అన్నేళ్ల తర్వాత కొడుకును చూద్దామని వచ్చిన తల్లికి అంతలా పరాభవం ఎదురైనా... ఏ మాత్రం బయట పడకుండా....'తప్పయిపోయింది బాబూ... పొరపాటు అడ్రస్‌కు వచ్చినట్టున్నాను' అంటూ వెళ్లిపోతుంది.

•••

ఆ ఘటన జరిగిన చాలా కాలానికి ఒక ఉత్తరం అందుతుంది శ్యామ్‌కు. అది తను చిన్ననాడు చదువుకున్న స్కూలు యాజమాన్యం రాసినది. పూర్వ విద్యార్థుల సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు...అందుకు అతనిని ఆహ్వానిస్తున్నట్టు వుంటుందా ఉత్తరంలో. చాలా సంతోషంగా వెళ్తాడు. ఆ గ్రామం, చిన్న నాటి మిత్రులు, అలనాటి స్నేహాలు, నాటి మాస్టార్లు, వారి ప్రేమ పూర్వక ఆదరణ అన్నీ అతని మనసులో మెదుల్తాయి. అయితే తల్లి మాత్రం అతనికి జ్ఞాపకమే రాదు. సమావేశం పూర్తయ్యాక... తిరుగు ప్రయాణమయ్యే సమయంలో స్కూలు పెద్ద అతనికో ఉత్తరం అందించి... తల్లి చనిపోయిందని చెప్తాడు.

ఆ ఉత్తరం పూర్తి సారాంశం ఇలా వుంది.

నా ప్రియాతి ప్రియమైన శ్యామ్,

నేను ఎప్పుడూ నిన్నే తలచుకునేదాన్ని. నేను సింగపూర్ వచ్చి నిన్ను, నీ పిల్లలను భయపెట్టి బాధ పెట్టినందుకు మన్నించు. స్కూలు పాత విద్యార్థుల సమావేశానికి నువ్వు వస్తున్నావని తెలిసి ఎంతో సంతోషించాను. అయితే నిన్ను చూడ్డానికి రాగలిగిన స్థితిలో లేను. నువ్వు పెరిగి పెద్దవాడివయ్యేటప్పుడు నా అనాకారితనంతో నువ్వు సిగ్గుపడేలా చేసినందుకు మన్నించు.

బాబూ...నీకు తెలుసా! నువ్వు బాగా చిన్నవాడిగా వున్నప్పుడు ... నీకో ప్రమాదం జరిగింది. అప్పుడు నీకు ఒక కన్ను పోయింది. ఒంటి కన్నుతో పెరుగుతున్న నిన్ను చూసి ఓ తల్లిగా తట్టుకోలేకపోయాను. నువ్వు రెండు కళ్లతో ప్రపంచాన్ని చూడాలని ... నా కన్ను నీకు పెట్టించాను. అప్పటి నుంచి ఆ కంటితో ఒక కొత్త.. అందమైన ప్రపంచాన్ని చూడగలిగినందుకు చాలా సంతోషం.

ప్రేమతో...

మీ అమ్మ

ఉత్తరంలో చివరి అక్షరం చదవడం పూర్తయ్యేసరికి అతని రెండు కళ్లూ అశ్రువులతో నిండిపోయాయి. అలా విలపిస్తూ ఎంత సేపు వుండిపోయాడో అతనికే తెలీదు.

✦

ఇండెక్స్

విశేషం................3
కథా నిలయం
విజేత.............. 4
మారథాన్ మనిషి
కార్టూన్ పంచ్......... 5
వింతలోకం..................10
చెత్తకి ఓ లెక్కుంది
స్టార్...............11
'అనుష్కా'ంతం
కొత్త పుస్తకాలు...............14
విరగబూసిన మా ఇంటి పూదోట

అల్లో మామిడి పళ్లో..

అట్టమీది కథ.........6

వినూత్నం - 12
సైగల విందు

తెలుసా...................15
వలస పక్షుల పస
ప్రత్యేకం..............16
బైకర్ నారీమణులు
కథ..............18
ఇప్పుడు కూడా రావా అమ్మా!
రుచి.....................21
మ్యాంగో లస్సీ
బాల నేస్తాలు..............22
పొడగర్లలో కెల్లా పొడగరి
పద వికాసం..............24

కవర్ స్టోరీ అద్భుతం

మన మహిళా ముఖ్యమంత్రులు కవర్ స్టోరీ అద్భుతం విజ్ఞాన దాయకం. మహిళలు దేనిలోను తీసిపోరని రుజువు చేస్తున్నారు. జయలలిత, మమతా బెనర్జీలు ఎన్నికల పోరులో అందరికంటే ముందు వరసలో ఉన్నారు. దేశంలో తొలి ముఖ్యమంత్రిగా ఎన్నికైన సుచేతా కృపలానీ సోషలిస్టు నేత.

- టి. శ్రీరామమూర్తి, విశాఖ

ఆదర్శనీయం

మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేస్తున్నారు అనడానికి నిదర్శనం. రాజకీయాల్లో తమకు తిరుగులేదని నిరూపిస్తూ యావత్ భారత్‌లో చెరగని ముద్రని వేశారు. కాని నేటి ముఖ్యమంత్రులు అవినీతిలో కూరుకుపోతూ తమ ఉనికినే ప్రశ్నార్థకంలా మారుస్తున్న తీరు బాధాకరం.ప్రపంచం నర్తిస్తే వ్యాసం చాలా బాగుంది. వివిధ జాతులకు, తెగలకు చెందిన నృత్యాలను వివరించడం బాగుంది. థింసా, గిరిజన సంప్రదాయాలను కాల క్రమేణా అభివృద్ధి చెంది ఆధునిక స్టెప్పులతో మన ముందున్నాయి.

- రాము, కడప

మాయా చిత్రాలు

సినిమాల్లో వాస్తవాలుగా కనిపించే ఎన్నో మాయా చిత్రాలను కళ్లకు కట్టినట్టు చూపించారు. ప్రపంచం మొత్తం మీదా వివిధ రూపాల్లో ఉండే నృత్యాల ప్రస్థానం ఆకట్టుకుంది. భారత దేశపు స్త్రీ శక్తి ప్రపంచదేశాలకు చాటిచెప్పిన "మన మహిళా ముఖ్య మంత్రులు " ఆద్యంతం చదివించింది. జీపియస్ స్వరం, పాత్రే ప్రాణం, సముద్రాలు ఈ దిన జలకన్య బాగున్నాయి. కార్టూన్ పంచ్, నవ్వుల్ పువ్వుల్ నవ్వుతెప్పించాయి. ప్రయాణ మార్గాల్లో ఉండే మలుపుల చిత్రాలు కళ్లను కట్టి పడేశాయి. మూఢ నమ్మకాలతో మన చుట్టుపక్కల ఏ చిన్న నీడని చూసినా దెయ్యాలంటూ భయపడిపోటుతుంటాం. అలాంటి భావనలకు సమాధానంగా నిలిచింది దెయ్యం కథ.

- కృష్ణ మోహన్, వైజాగ్

మరిపించాయి

రహదారుల్లోని మలుపుల సోయగాలు మరిపించాయి. నటనలో ప్రతిభావంతుల ట్యాలెంటే ఇమేజ్ ఒకటే సరిపోదు. దాంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, పాత్రపై అవగాహనా కలిగుండాలి. ఈ లక్షణాల సమ్మేళనం రణదీప్ హుడా. అందుకే అతడికి పాత్రే ప్రాణమయ్యింది. చిన్నతనంలో స్కూల్లో అప్పుడప్పుడూ మనకి సహాయపడుతూ మనని జాగ్రత్తగా కాపాడుతుంటారు గార్డు. అలాంటి మంచి వ్యక్తిని కొన్నేళ్ల తర్వాత కూడా గుర్తుంచుకుని మరీ తనకి కొంత నిధిసమకూర్చడం హర్షణీయం. మూగ జీవాలను ఎంతో ప్రేమతో పెంచుకుంటారు కొందరు. అలాంటి జంతువులను పరిశోధనల్లో ఏవిధంగా చిత్రహింసలకు గురిచేస్తున్నారో తెలిసి కన్నీటి పర్యంతమయ్యాం. మూవీల్లోకి ప్రయాణం, మన మహిళా ముఖ్య మంత్రులు, జీపిఎస్‌లో స్వరం, వింతలోకం, ప్రపంచం నర్తిస్తే ఆకట్టుకున్నాయి.

-ఆదర్శ, విజయవాడ

సంచికపై మీ అభిప్రాయాలను పంపాల్సిన చిరునామా: స్నేహ, ప్రజాశక్తి, డోర్ నెం: 27-30-4, ఆకుల వారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ.-520002.
మెయిల్ అడ్రస్: snehaweekly.praja@gmail.com

కథా నిలయం

కాళీపట్నం రామారావుకు తెలుగు కథ రుణపడి ఉంది. ఎందుకంటే ఆ కథకు ఓ గూడు కల్పించారు కథానిలయంలో. వందేళ్ల నాటి కథకు కూడా శాశ్వత ఆయువు పోశారు. కాళీపట్నం పట్టం కట్టింది ఆధునిక సాహిత్యపు లేలేత పూలైన చిట్టి కథలకు. గ్రామ సీమల్లోని పెనవేసుకున్న ఆత్మీయాను బంధాల్ని అతి సరళమైన భాషలో కళ్ళకు కట్టిన కా.రా. రచనల్లో 'యగ్నం' (1964) ఎంతటి హృదయాగ్నిని జ్వలింపజేసిందో సాహితీ విమర్శకులకు తెలుసు. సామాజిక సమస్యలపై మన సెన్సిటివిటీ తగ్గిపోలేదని ఆ కథ చదివితే అర్థమవుతుంది. రచనలే కాక సాహితీ నిలయం ద్వారా తెలుగు తల్లికి ముద్దు బిడ్డయ్యారు కా.రా. ఆయన సేకరించి, పరిశోధించి, కూర్చిన పుస్తక మాల కథా నిలయంలో 18 వేల కథలు

శ్వాసిస్తున్నాయి. 433 కవితా సంకలనాలు, 2604 సాహితీ కదంబాలే కాక వేలాది రచనలు కూడా సేకరణలో ఉన్నాయి. పత్రికల్ని కూడా సేకరిస్తున్నారు. 92 ఏళ్ల వయస్సులోను ఆయన సాహితీ సేతకు విశ్రాంతి లేదు. మరో సాహితీ సేవకుడు వివిన మూర్తి ఆ కథలన్నింటినీ డిజిటలైజేషన్ వ్యవహారం చూసుకుని వాటికి శాశ్వతత్వం కల్పించారు. ఆయన వద్ద 1930లకు చెందిన తాడి నాగమ్మ కథ దొరుకుతుంది. 19 ఏళ్ల శోధన, కృషికి ఫలితమది. కా.రా. నిలయంలో అచ్చు లేకుంటే అన్వేషించి మరీ భాషా, సాహితీ పరిశోధకులకు అందజేస్తారు. గత 137 ఏళ్లుగా తెలుగు భాషలో జనియించిన చిట్టి కథల్లో 80 శాతం కథా నిలయంలో దొరకుతాయి. మిగతావాటిని కూడా వెతికి తెచ్చే పనిలో ఉన్నారు. కాలగర్భంలో కలిసిపోకుండా ఉండేందుకు ఆధునిక సాంకేతిక వినియోగిస్తున్నారు. విశేషమేమంటే కథా రచయితల కుటుంబాలు కూడా పరిరక్షించుకోలేని సాహిత్యం వీరి వద్ద భద్రంగా ఉంది. వారి వారసులు కథా నిలయంలో రచనల్ని సేకరించి పునర్ముద్రించుకున్న ఘటనలు అనేకం. కథా నిలయం ద్వారా తెలుగు కథా రచనా కాలం గురజాడ కాలానికన్నా మరో30 ఏళ్ల ముందు గానే మొదలైందనే విషయం వెలుగులోకి వచ్చింది. 1879 ఆ తర్వాతి సంవత్సరాలకు చెందిన 82 కథల్ని తిరిగి అచ్చువేశారు కథా నిలయం ద్వారా. రచయితల ఛాయాచిత్రాలు, గొంతుకలు, జీవిత వివరాలను కూడా సేకరించే పనిలో ఉన్నారు. ఇప్పటికే 1000 మంది రచయితల వివరాలు నమోదయ్యాయి. కా.రా. తోటి రచయితలు, వర్థమాన రచయితలు ఈ కథా సేవలో భాగం పంచుకున్నారు. మనసు ఫౌండేషన్ కూడా కథా నిలయాన్ని పటిష్టం చేయడంలో సహకారమందిస్తోంది.

కా.రా. కథా నిలయం ఆలోచన వెలిగింది పదేళ్ల క్రితం. తోటి రచయిత మధురాంతకం రాజారామ్ ఓ సాహితీ కదంబాన్ని కూర్చుతున్నపుడు కొన్ని కథల జాడ తెలియరాలేదు. కొన్నేళ్ల క్రితమే అవి ముద్రితమయ్యాయి. వాటికే దిక్కు లేకపోతే తొలి మలుపులోని చిట్టి కథలకు ఊపిరెలా అనే ఆలోచన కా.రా.ను వేధించింది. అప్పటి నుంచి సాధ్యమైనన్ని కథల్ని సేకరించడం మొదలెట్టారు కా.రా. 1997లో కథానిలయాన్ని ఏర్పాటు చేశారు. తెలుగు వెలుగు జాడ గురజాడ అప్పారావు 'దిద్దుబాటు' వెలువడిన ఫిబ్రవరి 22నే కథానిలయాన్ని ప్రారంభించారు. కాళీపట్నం అంతకు ముందు అవార్డులకు దూరంగా ఉండేవారు. కానీ కేవలం తెలుగు కథ పరిరక్షణ కోసం ఆయన అవార్డులను తీసుకోవడానికి అంగీకరించారు. ఆ సందర్భంగా వచ్చిన ప్రైజ్ మనీతో కథా నిలయానికి నిధులు సమకూర్చారు. ఆ తర్వాత ఓ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి కథా నిలయాన్ని నిలబెట్టారు. తెలుగు నేల నలుచెరుగులా ఎన్నో సాహితీ ప్రయాణాలు కట్టి కథా భాండాగారాన్ని ప్రోది చేశారు. ఇప్పుడదో అరుదైన గ్రంథాలయం.. కథా నిలయం. తెలుగు భాషా పరిశోధన కేంద్రాలు, విద్యాలయాలు, పరిశోధకులు, విద్యార్థులకు ఒక్క ఫోన్ కాల్ దూరంలో ఉంటుంది కథా నిలయం సాయం. ఆన్‌లైన్‌లో సుమారు 12 వేల కథల్ని అందిస్తున్నారు.

✦

తమిళ నేలన తంజావూర్‌లో ప్రాచీన తెలుగు సాహితీ మహా వృక్షం 'సరస్వతీ మహల్'లో వేళ్లూనుకుంటే.. ఆధునిక తెలుగు కథా లతలు అల్లుకున్నది శ్రీకాకుళంలోని 'కథా మహల్'లో. కా.రా. కార్యదీక్షతో 130 ఏళ్ల కిందటి చిట్టి కథను కూడా మనసారా చదివి ఆపాత సృజనల్ని తడిమిచూసుకునే అవకాశం కలిగింది. గ్రంథాలయమే కాక పరిశోధనాలయంగాను గుర్తింపు పొందిన కథా నిలయం వేలాది కథలకు ఊపిరినిస్తోంది.



మారథాన్ మనిషి

ఓ సరదా పరుగు జీవితాన్ని మలుపు తిప్పింది. ఓ మారథాన్ గొప్ప భవితకు బాట వేసింది. రోజులు, వారాలు, మాసాలు, ఏళ్లు గడిచినా పరుగాపని ఓ యోధుడి గాథ ఇది. పరుగుతో చేదు గతానికి మందు వేసుకుంటున్నోడి కథ ఇది. రాబ్ యంగ్ పరుగు పందెంలో జీవితాన్ని గెలిచాడు. పందెం కట్టి మరీ ఏడాదిలో 370 మారథాన్‌లు పూర్తి చేశాడు. అంటే రోజుకో మారథాన్ కన్నా ఎక్కువే.

మారథాన్ పరుగు ఓ సారి చేస్తే దాని గురించి కనీసం పది సార్లైనా గొప్పగా చెప్పుకోవచ్చు. కాలి నడకన ఓ ఊరు వెళ్లొచ్చినట్టే లెక్క. అప్పుడప్పుడూ 2కె, 5కె రన్‌లతో నగరాల్లో ఓ పరుగు పండగ చేసుకుంటారు. కానీ ఈ 40 ప్లస్ కె రన్‌ను చేయాలంటే మాత్రం వారాలు, నెలలు వార్మప్ చేసుకోవాలి. బ్రిటన్‌కు చెందిన రాబ్ యంగ్‌కు మాత్రం మారథానే వార్మప్‌లా తోస్తుంది. రాబ్ యంగ్ భార్య యోవాన్నా హ్యానాస్జ్‌తో కలిసి రెండేళ్ల క్రితం లండన్ మారథాన్ లైవ్ కవరేజ్‌ను టీవీలో చూశారు. ఆ తతంగాన్నంత చూసి "ఓరి దేవుడా! ఎందుకీ కష్టాలు.. ఎంచక్కా ఇంట్లో కూర్చుని టీవీ చూస్తూ ఎంజాయ్ చేయకుండా.." అని భార్యతో అన్నాడు. "ఏంటి మారథాన్ అంటే బోరింగా.. దాని గురించి నీకేం తెలుసం'టూ భార్య దండకం ఎత్తుకుంది. సరే అయితే మారథాన్ కాదు ఏకంగా 50 కి.మీ.లు పరుగెట్టేస్తా.. బెట్టా.. అంటూ సరదాగా సవాల్ చేశాడు. తర్వాతి రోజు ఉదయాన్నే 3.30కు నిద్ర లేచి రిచ్‌మండ్ మారథాన్ రూట్‌కు చెందిన ఓ మ్యాప్ తీసుకుని బయలుదేరాడు. పనివేళకు తిరిగి ఇంటికి చేరుకున్నాడు. అది ఎక్కడా లేని విజయ గర్వాన్ని అందించింది. మారథాన్‌లో ఏదో కిక్కుందే అంటూ రోజూ అలా రిచ్‌మండ్ మారథాన్ బాట పట్టాడు. వారం తిరిగే సరికి అది 10 మారథాన్‌ల దూరానికి సమం అయ్యింది. ఇక రన్నింగ్ అంటే పిచ్చి పట్టుకున్నట్టు అయ్యింది యంగ్‌కు. నిద్ర లేవగానే కాళ్లు అస్సలు ఆగేవి కావు. ఎంత అణచుకున్నా పరుగెత్తాలనే కోరిక ఊరుకునేది కాదు. అలా మారథాన్‌లు, అల్ట్రా రన్‌ల కాంబినేషన్‌లో గతేడాదిలో ఏకంగా 422 మారథాన్‌ల దూరాన్ని పరుగెట్టేశాడు. ఇవన్నీ 370 వేర్వేరు పరుగుల్లో పూర్తి చేశాడు. పరుగులో ఎంతో ఉత్తేజం ఉందని, ఎన్నో ఆశావహ ఆలోచనలకు, మనతో మనం చర్చించుకునేందుకు అదో చక్కని మార్గమని అంటాడు యంగ్. స్వేచ్ఛా లోకంలో కలియ తిరుగుతున్న ఆనందం కలిగేదట. పరుగులో ఇంత మానసిక ప్రశాంతత పొందేసరికి ఇక దాన్ని వదలలేదు.



పరుగెందుకు..

ఓ రకంగా ఇలా పరుగుకు అలవాటు పడటానికి అతడి గతం కూడా ఓ కారణమే. చిన్నతనంలో తన తాగుబోతు తండ్రి గృహ హింసకు ఎంతో వేదన అనుభవించాడు యంగ్. మానసికంగా, శారీరకంగా చాలా దెబ్బతిన్నాడు. ఆ చేదు గతం పీడకలలా వెంటాడుతుండేది. కానీ పరుగు మొదలెట్టాక.. ఓ పాజిటివ్ దృక్పథం తెలీకుండానే అతడిలో ప్రవేశించింది. మనసుకు శాంతి లభించింది. ఇలాంటి ఎన్నో విషయాల్ని చర్చిస్తూ 'ది మారథాన్ మ్యాన్' అనే పుస్తకాన్ని కూడా రచించాడు. ఆ పుస్తకంలో యంగ్ గతం గురించి అనేక చేదు గుర్తులు కంటతడి పెట్టిస్తాయి. యంగ్ పసితనంలో తండ్రి పెట్టిన చిత్రహింసల్లో కొన్ని మరీ దారుణంగా ఉండేవి. ఓ సూట్ కేసులో యంగ్‌ను కుక్కి మెట్ల మీద నుంచి తోసేసేవాడు తండ్రి. స్పృహ కోల్పోయేలా కొట్టిన ఘటనలెన్నో. మెట్ల వరస మీద నుంచి యంగ్ ఒంటి కాలును పట్టుకుని కిందకు వేలాడదీసేవాడు. ఏడిస్తే గనుక కాలు వదిలేస్తానని కింద పడి చస్తావని భయపెట్టేవాడు. ఎంత భయం వేసినా గుక్కపట్టేవాడు కానీ పైకి పెదవి పెగల్చేవాడేకాదు యంగ్. ఓ సారి యంగ్‌కు తండ్రి ఉరి బిగించాడు. ఆ సందర్భంలో తల్లే ధైర్యం చేసి ఆరేళ్ల యంగ్‌తో పాటు కూతురిని తీసుకుని తప్పించుకుంది. యంగ్‌కు పన్నెండేళ్లపుడు అతడు చదివిన పాఠశాల డిప్యూటీ హెడ్ మాస్టర్ పీటర్ వెల్స్ రూపంలో తండ్రి స్థానం భర్తీ అయ్యింది. యంగ్‌ను దత్తత తీసుకుని ఎంతో ప్రేమానురాగాలతో పెద్ద వాణ్ని చేశాడు పీటర్. తన ప్రవర్తనతోనే కాకుండా జీవనశైలిలోను మార్పులు చేసి యంగ్ హృదయపు గాయాలకు మందు వేసే ప్రయత్నం చేశాడు. యంగ్‌ను బ్రిటీష్ ఆర్మీ రాయల్ కార్ప్స్ దళంలో చేరేంత ధైర్యశాలిగా తీర్చిదిద్దాడు.

రికార్డుల మారథాన్

ఆరు నెలలు సాగే ట్రాన్స్ అమెరికన్ ఫుట్‌రేస్‌ను యంగ్ పూర్తి చేశాడు. 482 గంటల 10 నిమిషాల్లో రేసును పూర్తి చేసి 30 నిమిషాల సమయాన్ని మిగిల్చి రికార్డు సృష్టించాడు. మరో ప్రపంచ రికార్డు కూడా ఖాతాలో వేసుకున్నాడు. నిద్ర పోకుండా 88 గంటల 17 నిమిషాల పాటు పరుగు తీసి 373.5 మైళ్ల దూరాన్ని చేధించి అంతకు ముందు డీన్ కర్నాజెస్ పేరిట ఉన్న ప్రపంచ రికార్డును బద్దలు కొట్టాడు. ఇప్పుడు మరో అనితర సాధ్యమైన సాహసానికి సిద్ధమవుతున్నాడు. ఎప్పుడైతే ఆర్కిటిక్‌లో తిరగడం కష్టమంటారో ఆ కాలంలో ఆర్కిటిక్ సర్కిల్‌ను కాలి బాటన చుట్టొచ్చి ఉత్తర ధృవానికి చేరుకుంటానని ప్రకటించాడు. ఈ ఫీట్‌తో మనిషి సామర్థ్యానికి హద్దులు చెరపాలని ప్రయత్నిస్తున్నాడు. ఇదే పరుగును మరో గొప్ప విషయానికి ఉపయోగిస్తున్నాడు. తన మారథాన్‌ల ద్వారా నిధులు సేకరించి చిన్నారుల బాగోగులను చూసే స్వచ్ఛంద సంస్థలకు ఇస్తున్నాడు. స్ఫూర్తి దాయకమైన యంగ్ జీవిత పరుగు పందెం గురించి తెలుసుకున్న మొనాకో శాంతి, క్రీడల అవార్డ్స్ సంస్థ 'ఇంటర్నేషనల్ చాంపియన్ ఆఫ్ ది ఇయర్'గా యంగ్‌ను ప్రకటించింది.

– జే

కార్టూన్ పంచ్



టికెట్

జార్జి బెర్నార్డ్ ఒకసారి రైల్లో ప్రయాణిసున్నాడు. టికెట్ తనిఖీ చేయడానికి టి.టి.ఇ వచ్చాడు. జార్జి మాత్రం తన టికెట్ కోసం గాబరాగా వెతుకుతున్నాడు. ఆందోళన పడుతున్నాడు.

ఆ టికెటు ఎగ్జామినర్‌కి జార్జి బెర్నార్డ్ గురించి బాగా తెలుసు "ఫర్వాలేదు సార్! మీరు టికెట్ తీసుకుని ఉంటార్లెండి. ఎక్కడో పెట్టుకుని మర్చిపోయింటారు. పర్లేదు" అన్నాడు.

"అది కాదయ్యా బాబూ! నేనెక్కడ దిగాలో మరిచిపోయాను" అంటాడే జార్జ్ బెర్నార్డ్...

ప్రేమిస్తున్నాను

పేషెంట్: మిమ్మల్ని ప్రేమిస్తున్నాను.

నర్స్: ఇంగ్లీష్‌లో చెప్పు?

పేషెంట్: ఐలవ్ యూ సిస్టర్.

నర్స్: ఐ లవ్ యూ బ్రదర్.

పొగబండి

"అయ్యా..... ఈ ఊళ్ళో పొగబండి నిలయం ఎక్కడో చెబుతారా..?" అడిగాడు పెద్దాయన.

"పొగబండి నిలయమా...?" ఆలోచిస్తూ అర్థం కానట్లు అడిగాడు రాము.

"అదేం బాబూ అర్థం కాలేదా..? రైల్వేస్టేషన్ ఎక్కడ అంటున్నా..?

"రైల్వే స్టేషనా..? అలాగని ముందే తెలుగులో చెప్పొచ్చుగా విసుకున్నాడు రాము.



అల్లో మామిడి పళ్లో..

వేసవి వచ్చిందంటే అందరి మనసూ మామిడి పండ్ల వైపే పరుగులు తీస్తుంది. పండ్లలో రారాజైన మామిడి భారతదేశపు జాతీయ ఫలం. మామిడి పండ్లలో ఎన్నో రకాలు ఉన్నా పేర్లు ఎక్కువ మందికి తెలీకుండా పోవడంతో మనం అన్ని రకాల మామిడి పండ్లనీ ఆస్వాదించలేక పోతున్నాం. దీంతో మనకు తెలిసిన ఒకటి రెండు రకాల పండ్లను తిని సరిపెట్టుకోవాల్సి వస్తోంది. నిజానికి మామిడిలో కొన్ని ప్రధాన జాతులతో పాటు ఎన్నో రకాల ఉప జాతులకు చెందిన ఫలాలున్నాయి. అవేంటో తెలుసుకుని వాటిపై ఒక అవగాహనతో ఈ వేసవిలో రకరకాల మామిడి రుచులని ఆస్వాదిద్దాం!

-అద్దేపల్లి శర్వాణి

వేసవి వస్తూనే పసందైన మామిడి రుచులనీ వెంట బెట్టుకొస్తుంది. అందుకే మామిడి పండ్లకు సమ్మర్ స్పెషల్‌గా గుర్తింపొచ్చింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఎండాకాలానికి కాస్త అటు ఇటుగా మామిడి పండ్లు వస్తున్నాయి. బంగారు రంగులో నోరూరించే రుచితో ఈ సీజన్‌లో మాత్రమే లభించే మామిడి పండ్లలోనే రారాజయ్యింది. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ ఇష్టంగా తినే పండు కూడా మామిడి పండే! పచ్చి మామిడి కానీ పండ్లు కానీ ఏది తిన్నా ఆహా ఏమి రుచి అని అనుకోకుండా ఉండలేం! అందుకే ఫలాల్లో మామిడి మొదటి స్థానాన్ని దక్కించుకుంది. మామిడి కాయలు ఎక్కువగా వచ్చే ఈ సీజన్‌లోనే ఒరుగులు చేసుకుని మామిడికాయ పప్పులో నంజుకుని తింటే ఆ రుచే వేరు. ఇక పచ్చళ్లలోనూ మామిడితో చేసే రకాలకు మంచి క్రేజ్ ఉంది. ఆవకాయ, మాగాయ, ముక్కల పచ్చడి, మామిడి తొక్కు పచ్చడి ఒక ప్రాంతంలో లభించే ఊరగాయ పచ్చళ్లైతే జీడి మామిడి ఆవకాయ, బెల్లపు ఆవకాయ మరో ప్రాంతానికి చెందిన పచ్చళ్లు. అవకాయ పచ్చళ్లలో నూనె ఆవకాయ, పెసరావకాయ, ఇలా ఇంకెన్నో రకాలు మన అమ్మమ్మల కాలం నుండి తరతరాలుగా అందరూ అభిమానించే రుచులు. సద్ది అన్నంలో ఆవకాయ, పెరుగన్నంలో మామిడి పండు వేసుకు తింటే ఆ రుచిని వర్ణించడానికి మాటలు సరిపోవు. ఇవేనా ఇంకెన్నో వంటకాలను మనం మామిడి పండ్లతో తయారు చేసుకోవచ్చు.

ఎన్ని రుచులో..

మామిడి పండ్లలో మీకు తెలిసిన రకాలెన్నని అడిగితే మాత్రం ఓ ఐదారు పేర్లు టక్కున చెప్పేస్తాం. పెద్దవాళ్లనడిగితే మరికొన్ని మామిడి పండ్ల రకాల పేర్లు వినిపిస్తాయి. పేర్లయితే చెబుతారు గానీ అవి ఎలా ఉంటాయంటే మాత్రం కన్ఫ్యూజన్ తప్పదు. అందుకే మార్కెట్‌లో పళ్లు కొనటానికి వెళితే చాలామంది ఏదో రకం పండును కొని తెచ్చేసుకుంటుంటారు. అయితే మనదేశంలోనే వివిధ ప్రదేశాలకు చెందిన దాదాపు 35 రకాల రుచికరమైన మామిడి పండ్ల రకాలున్నాయి. రుచిలో, ఆకృతుల్లో కొద్దో గొప్పో తేడాతో ఉంటాయి. వివిధ రకాల మామిడి పండ్లను ఈ వేసవిలో మీరు కూడా రుచి చూడాలంటే వాటి గురించి తెలుసుకోవాల్సిందే.

మామిడి రకాలు

బంగినపల్లి (బేనిషా), రసాలు, చిన్న రసాలు, పెద్దరసాలు, చెరుకు రసాలు, నూజివీడు రసం, షోలాపూరి, అల్ఫాన్సా, ఇమాంపసంద్, చందూరా, రుమానియా, మల్లోవా, చక్కెర కుట్టి, చిలక ముక్కు మామిడి లేక బెంగుళూరు మామిడి, షోలాపురి, పంచదార కలశ, కోలంగోవా, ఏంద్రాసు, సువర్ణరేఖ, పండూరి వారి మామిడి, కలెక్టరు, అంపిరేడు/ కొండ



మామిడి, దషేరి, జహంగీర్, డిల్లీ పసంద్, నూర్జహాన్, హిమాని, నీలీషాన్, పుల్లూర, పెరడు మామిడి, కొబ్బరి మామిడి, చాకులు, ఆచారి, జలాలు, చౌంసా, లంగ్రా, కేసర్.

ఇన్ని రకాల మామిడి పండ్లు ఉన్నా అందరూ ఇష్టంగా తినే పండు బంగినపల్లి. అన్ని పండ్ల కంటే ఎంతో రుచిగా ఉండే ఈ పండ్లకి ఎప్పుడు గిరాకీ ఎక్కువే! పసందైన రుచితో రాజులు, చక్రవర్తులను సైతం ఆకట్టుకున్న ఘనత మామిడికి మాత్రమే దక్కింది. ఒక్కో మామిడి ఒక్కో ప్రాంతానికి చెందినా భారతీయులు రుచి ప్రియులు అవ్వడంతో ఇవి మిగతా ప్రాంతాల్లోను ప్రాముఖ్యత పొందాయి. విభిన్న ప్రాంతాల్లో వివిధ రంగుల్లో దొరికే మామిడి పండ్లు, కాయలు పుట్టిన అసలు ప్రాంతాలు తెలుసుకోవాలంటే కొంచెం వాటి చరిత్ర కూడా తెలియాలి.

ఏ మామిడి ఏ ప్రాంతానిది

భారతదేశం మామిడి రకాలకు నిలయం. ఇక్కడ కనిపించే రకాలు మరే ఇతర దేశంలోనూ కనిపించవు. విదేశాల్లో ఎన్నో రకాల పళ్లు అందుబాటులో ఉన్నా మన మామిడి రుచికి ఫిదా అయిన విదేశీయులు ఎక్కువే. అందుకే భారత దేశ మామిడి పండ్లు విదేశాలకు ఎగుమతవుతున్నాయి. భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో, వివిధ రుచుల్లో లభ్యమయ్యే మామిడి పండ్ల గురించి తెలుసుకుందాం!

దషేరి...

ఈ జాతి పళ్లని మలీబడి అని కూడా పిలుస్తారు. 200 సంవత్సరాల క్రితం లక్నో నవాబు ఈ మామిడి పండ్ల సాగును మొదలు పెట్టినట్లు



చరిత్రకారులు చెబుతారు. నవాబు ఉండే ప్రాంతంలో పెద్ద తోటలో వీటిని పండించేవారు. కండ ఎక్కువగా ఉండే ఈ మామిడి పండ్లు చాలా తియ్యగా ఉంటాయి. వీటిలో ఫైబర్ పదార్థాలు మాత్రం లభించవు. చక్కని ఆకృతిలో, పసుపు రంగులో నిగనిగలాడే ఈ పండ్లు భారత్‌లోని వివిధ ప్రాంతాలకు పరిచయమయ్యాయి. ఉత్తరప్రదేశ్‌కి చెందిన ఈ పండ్లను హర్యానా, పంజాబ్ ప్రాంతాల్లో కూడా అధికంగా పండిస్తారు. అక్కడి వారు మాత్రం పచ్చళ్లకు, ఇతర పదార్థాల తయారీకి వీటిని వినియోగిస్తారు.

చౌంసా..

15వ శతాబ్దిలో షేర్ షా సూరి చౌంసా రకం మామిడి పండ్లను భారత దేశానికి పరిచయం చేశాడు. వీటికా పేరెందుకు వచ్చిందంటే.....అక్కడి ప్రజలు చరిత్ర తిరగేస్తారు. అప్పట్లో హిమాచల్ ప్రదేశ్‌లోని చౌంసా ప్రాంతాన్ని హుమాయున్ పరిపాలించేవాడు. హుమాయున్ రాజ్యంపై దండెత్తిన షేర్‌షా సూరి యుద్ధంలో గెలుపొందటంతో చౌంసా ప్రాంతం అతని హస్తగతమైంది. ఆ సందర్భంలో ఆయన అక్కడి మామిడి పళ్లను రుచి చూశాడట. షేర్‌షా చక్రవర్తికి ఆ మామిడి పండ్లు తెగ నచ్చేయటంతో ఊరి పేరే మామిడి పండ్లకు పెట్టాడు. అప్పటి నుండి అవి చౌంసా మామిళ్లుగా ప్రచారంలోకి వచ్చాయి. ఈ పండ్లు ఆకుపచ్చ, పసుపు పచ్చ రంగుల మేళవింపుతో ఉంటాయి. జులై, ఆగస్టు మాసాల్లో ఎక్కువగా పండే చౌంసా మామిడి పండ్లను నేరుగా తినడం కంటే జ్యూస్ రూపంలో తీసుకుంటే మరింత రుచిగా ఉండటంతో అక్కడి ప్రజలు కూడా అదే ఫాలో అయిపోతున్నారు.

లంగ్రా....

ఉత్తరప్రదేశ్‌లో ప్రఖ్యాతి చెందిన మామిడి పండ్ల రకం లంగ్రా. వీటినే బెనారసీ లంగ్రా అని కూడా అంటారు. వీటిని వారణాసి పరిసర ప్రాంతాల్లో ఎక్కువగా సాగుచేస్తారు. ఈ పండ్లని ఆ ప్రాంతం రైతులే మొదట సాగు చేశారని చెబుతారు. లంగ్రా మామిడి పండ్లు ఓవల్ ఆకారంలో ఆకుపచ్చ రంగులో ఉంటాయి. కొన్ని ఎరుపు రంగులో కూడా లభిస్తాయి. జులై-ఆగస్ట్ మధ్య కాలంలో ఇవి కాపుకొస్తాయి. దేశంలోని వివిధ రాష్ట్రాలకే కాకుండా ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాలకు ఈ పండ్లను ఎగుమతి చేస్తారు. లంగ్రా రకం మామిడి చెట్లు రెండు సంవత్సరాలకోసారి మాత్రమే కాపుకొస్తాయి.

మామిడి మేనియా

- మామిడి ఆంగ్ల పేరు మ్యాంగో మళయాల పదం మన్నా నుంచి పుట్టింది. 1498 ప్రాంతంలో కేరళతో పోర్చుగీస్ వాళ్లు సుగంధ ద్రవ్యాల వాణిజ్యం నిర్వహించే వారు. ఆ సమయంలో వారు మ్యాంగోగా మామిడిని పిలిచారు.
- భారత్, పాకిస్తాన్, ఫిలిప్పీన్స్ దేశాలకు మామిడి జాతీయ పండు.
- మామిడి వృక్షం బంగ్లాదేశ్ జాతీయ వృక్షం.
- మామిడి పండు ఆగ్నేయ ఆసియా, భారత్‌లలో పుట్టింది.
- మామిడి చెట్లను/టెంకను క్రీ.శ. 3-4వ శతాబ్దాల మధ్య ఆసియా ఖండం నుంచి మధ్యప్రాచ్యం, ఆఫ్రికా, దక్షిణ అమెరికాలకు చేరవేశారు.
- మూడు వేల ఏళ్ల క్రితమే భారతీయుల్లో మామిడి పండ్ల ప్రస్తావన ఉంది. అయితే పాశ్చాత్య దేశాలకు ఈ పండ్లు చేరి మూడు వందల సంవత్సారాలవుతోంది.
- అతి ఖరీదైన మామిడి పండ్లలో అల్ఫోన్సా ఒకటి. వీటినే అఫోన్సడే, అల్ఫుక్యుర్స్ అఫోస్, హపోజ్ అనే పేర్లతో పిలుస్తారు.
- కేసర్ రకం మామిడి పండ్లు గుజరాత్‌లోని అహ్మదాబాద్ రాష్ట్రంలో ఎక్కువగా పండుతాయి. వీటిని గుజరాత్ కేసర్ అని కూడా పిలుస్తారు.
- ఫిలిప్పీన్స్‌లో మామిడి కాయలను ప్రిమ్స్ అనే చేపల గుజ్జుతో చేర్చి తింటారు.
- థాయ్‌ల్యాండ్‌లో భోజనానంతరం మామిడి పండ్లని డిసర్ట్‌ల రూపంలో అందిస్తారు.
- మామిడి పండ్లు ఎగుమతి చేసే దేశాల్లో భారత్ తర్వాత పాకిస్తాన్, ప్యూర్టోరికో, మెక్సికో, బ్రెజిల్, ఇజ్రాయిల్, దక్షిణ ఆఫ్రికా దేశాలు వరసగా నిలుస్తాయి.
- ప్రపంచం మొత్తం మీదా పండే మామిడి పండ్లలో దాదాపు సగ భాగం భారత దేశంలోనే పండిస్తారు. ఇతర దేశాలకు వీటి ఎగుమతి తక్కువగా ఉండటంతో భారత దేశానికి మామిడి పండ్ల ఎగుమతులపై ఎక్కువ ఆదాయం లభించదు.

హైబ్రీడ్ రకాలు

ఒకే చెట్టుకు అనేక రకాల మామిడి కాయల్ని కాయించడం ఒక్క మామిడి చెట్టుకే సాధ్యపడుతుంది. సాధారణంగా ట్రీ టాప్ గ్రాఫ్టింగ్ ద్వారా మామిడిలో కొత్తరకాలను సృష్టించడం ప్రారంభమైంది. మనం ఇంట్లో పెంచుకునే కొన్ని రకాల మామిడి చెట్ల కొమ్మల పైభాగంలో కొంత మేర కత్తిరించి వేరే రకపు చెట్టు కొమ్మతో వాటిని కలిపి కట్టడం ద్వారా కొన్ని రోజుల్లో అన్ని కొమ్మల్ని కలిపిన ప్రదేశంలో కొత్త చిగురు చేసి కొత్త మొక్కలు తయారవుతాయి. అంటుకట్టే పద్ధతిలోనూ మామిడి సాగు మొదలవ్వడంతో కొన్ని వందల మామిడి రకాలు రూపుదాల్చాయి.

- మల్గోబా మామిడి అన్ని మామిడి రకాల కంటే పుల్లగా ఉంటుంది. వీటిని ఎక్కువగా ఊరగాయ పచ్చళ్లకు వాడతారు. ఈ మామిడి ఎరుపు, ఆకుపచ్చ, పసుపు వర్ణాలు కలిసి ఉంటుంది.
- మల్లిక మామిడి రకం నీలం, దుస్సేరి రకాల హైబ్రీడ్ పండు. ఇవి భారతదేశంతో పాటు వివిధ పాశ్చాత్య దేశాల్లో లభిస్తాయి.
- రస్పురి మామిడి పండ్లు రాడిష్ ఎల్లో రంగులో ఉంటాయి. దక్షిణ భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో ఇవి లభిస్తాయి.
- చిత్తూరు మామిడి అన్ని రకాల మామిళ్ల కాపు పూర్తయ్యాక దొరికే మామిడి రకం. పచ్చని రంగులో కనిపించే ఈ రకం మామిడి రుచిలో చాలా తియ్యగా ఉంటాయి.
- తెల్ల గులాబి మామిడి ఎక్కువ కండ కలిగి ఉంటుంది. ఇది ఊరగాయలకు వాడే మామిడి రకం. అయితే ఇవి పండాక కొంత తియ్యగా ఉంటాయి.
- నీలం, ఆల్ఫోన్సా మామిడి రకాల కలయికతో వచ్చిన హైబ్రీడ్ రకం మామిడి పండు రత్న. మహారాష్ట్రలోని డా.బాలాసాహెబ్ సావంత్ కొంకణ్ కృషీ భవన్ వ్యవసాయ యూనివర్సిటీ ఈ రకానికి నాంది పలికింది.



కేసర్...

గుజరాత్‌లోని గిర్నార్ పర్వత పైభాగంలో ఫుట్ హిల్స్ ప్రాంతంలో వీటిని తొలుత దీని జాడ తెలిసిందని ఒక కథనమైతే, 1931లో నవాబ్ జునాగర్ వీటిని సాగు చేయించాడనే మరో కథనం ప్రచారంలో ఉంది. కొద్దిగా చిన్న పరిణామంలో కాషాయ రంగులో ఉండే ఈ పండ్లు ఏప్రిల్ నుంచి జులై వరకు అందుబాటులో ఉంటాయి. వీటికి కేసర్ పేరును మాత్రం 1934లో పెట్టినట్టు గ్రామస్తులు చెబుతారు. అత్యధిక ధర పలికే మామిడి పండ్ల రకాల్లో కేసర్ ఒకటి. అల్ఫోన్సా రకం మామిడి పండ్ల కంటే కొద్దిగా చిన్న పరిమాణంలో ఉండే కేసర్‌ని మామిడి పండ్ల రారాణిగా పిలుస్తారు.

హిమసాగర్

పశ్చిమ బెంగాల్ ఫేమస్ మామిడి పండు హిమసాగర్. పైన ఆకుపచ్చ లోపల పసుపు పచ్చ రంగుల్లో ఉండే ఈ రకం పండ్లను తేలికగా గుర్తించొచ్చు. మీడియం సైజులో ఫైబర్ లెస్ వెరైటీకి చెందినవి హిమసాగర్ మామిడి పండ్లు. జూన్ మొదటి వారంలోనే ఈ పండ్లు పశ్చిమ బెంగాల్‌లో ప్రత్యక్షమవుతాయి. నోయిడా, ముర్షిదాబాద్, మాల్దా, హుగ్లీ ప్రాంతాల్లో వీటిని పండిస్తారు. ఒడిషాలోని కొన్ని ప్రదేశాల్లోనూ వీటిని సాగుచేస్తారు.

అల్ఫోన్సా

వీటినే ముద్దుగా మామిడి పండ్ల రారాజు అని పిలుస్తారు. తియ్యగా జ్యూసీగా ఉండే ఈ రకం మామిడి పండ్లు దేశం మొత్తం మీదా లభిస్తాయి. పోర్చుగీస్ సైన్యాధిపతులు గ్రాఫ్టింగ్ పద్ధతి ద్వారా భారతదేశంలో అల్ఫోన్సాను మొదట సాగుచేశారు. పసిడి రంగులో పైన ఎరుపు రంగులో మెరిసిపోతుండే ఈ పండ్లు ప్రపంచ వ్యాప్తంగా ఖ్యాతి గడించాయి. గుజ్జు ఎక్కువగా ఉండే ఈ మామిడి రకం ఎక్కువగా మహారాష్ట్ర పరిసర ప్రాంతాల్లో కనిపిస్తుంది. అయితే మహారాష్ట్ర తర్వాత కర్ణాటక, గుజరాత్‌లలో కూడా వీటి సాగు జరుగుతోంది.

తోతాపురి

తోతాపురి మామిడి కర్ణాటక రాష్ట్రానికి చెందిన మామిడి పండు. ఈ మామిడి పండ్లని బంగలోరా, కలెక్టర్, కల్మయ్, కిలి ముకు, గిల్లి ముకు, సందేర్షా తివాద్యముతి అనే పేర్లతో పిలుస్తారు. ఆకుపచ్చ, పసుపు పచ్చ, ఎరుపు రంగుల కలయికతో ఉండే ఉండే తోతాపురి పండ్లు అటవీ ప్రాంతాల్లో ఎక్కువగా లభించడంతో వాటిని అప్పటి వాడుక భాషల్లోని పేర్లతో పిలుస్తుండేవారు. దీంతో తోతాపురికంటే ముందు ఈ పండుకి ఎన్నో రకాల పేర్లు వచ్చి చేరాయి. తర్వాత అండర్సన్, బ్రూక్స్ అనే ఇద్దరు శాస్త్రవేత్తలు అంటు కట్టే పద్ధతిలో వీటిని సాగుచేయడంతో ఇవి ఆ పద్ధతిలోనే ఎక్కువగా సాగవుతున్నాయి. 1901లో ఈ పండ్లను ఫ్లోరిడాకు ఎగుమతి చేశారు.



బంగినపల్లి

తెలుగు ప్రాంతపు ప్రజలు ఎక్కువ మంది ఇష్టంగా తినే మామిడి పండ్ల రకాల్లో బంగినపల్లి ఒకటి. కర్నూలు జిల్లా బనగానపల్లితోపాటు నూజివీడు ప్రాంతంలో వీటి సాగు ఎక్కువగా ఉంటుంది.

ఆ పేరెలా వచ్చిందంటే!

ఆంధ్రప్రదేశ్‌కి మొదటి రాజధాని అయిన కర్నూల్ నగరానికి 70 కి.మీ దూరంలో ఉంది బనగానపల్లె అనే పట్టణం. మామిడి పండ్లకే కాకుండా కర్నూల్ నవాబుల వేసవి విడిది ప్రాంతంగా కూడా చరిత్రకెక్కిన ప్రదేశమిది. యాగంటి వెళ్లే దారిలో ఉన్న ఒక కోట ప్రాంతమిది. నవాబుల కోటలోనే 'అరుంధతి' సినిమా చిత్రీకరణ కూడా చోటుచేసుకుంది. ఇంతకీ ఇదంతా ఎందుకు చెప్పుకోవాల్సొచ్చిందంటే.. మామిడి పండ్లలో రారాజుగా గుర్తించబడిన బంగినపల్లి రకానికి ఆ

ఇలా చవిచూడాలి..

- అల్ఫోన్సా రకం మామిడి పండ్లు మే, జూన్‌ల మధ్య లభిస్తాయి. ఈ పండ్లను లస్సీ, ఐస్‌క్రీమ్ వంటి పదార్థాల తయారీల్లో ఉపయోగిస్తారు.
- మామిడి పండ్ల రసానికి ప్రత్యేకంగా కేసర్ పండ్లని ఉపయోగిస్తారు.
- హిమసాగర్ మామిడి పండ్లను జ్యూస్‌లు, డెసర్ట్‌లకు ఎక్కువగా వాడుతుంటారు.
- మిగతా మామిడి పండ్ల కంటే కొంచెం తీపి తక్కువగా ఉండే తోతాపురి రకాన్ని పచ్చళ్లు, సలాడ్స్, జ్యూస్‌ల తాయారికి ఉపయోగిస్తారు.
- బంగినపల్లి ఒక్కో పండు దాదాపు 300-400 గ్రాములుంటుంది. వీటిని జ్యూస్‌లు ఐస్‌క్రీమ్ తయారీలో ఎక్కువగా వాడుతుంటారు.
- బాదామి పండ్లు ఎక్కువ గుజ్జుతో తియ్యగా ఉంటాయి. వీటిని మామిడి షేక్స్‌కి ఎక్కువగా వాడుతుంటారు.

పేరొచ్చింది ఈ ప్రాంతం నుంచే. దాదాపు 350 సంవత్సరాల క్రితం కర్నూలు జిల్లాలోని బనగానపల్లెలో నివాసం ఉన్న నవాబులు ఈ చెట్టును తీసుకు వచ్చారు. అప్పటికి ఇంకా ఎలాంటి పేరు పెట్టని ఈ రకం మామిడి పండ్లు మిగిలిన అన్ని రకాల కంటే రుచిలోను, పరిణామంలోను, రంగులోనూ బాగుండడంతో వీటికి ప్రత్యేకమైన గుర్తింపు వచ్చింది. వివిధ దేశాల్లో నాటిన ఈ మొక్కలను ఎక్కడ నుండి తెచ్చి నాటారని ఆరాతీస్తే అన్ని చోట్లా బెనగానపల్లె పేరు చెప్పేవారు. బంగినపల్లి మామిడిని బే నిషాన్ మామిడి అని కూడా అంటారు. మామిడి పండ్లను ఇష్టపడే నవాబులు ఒక్కో రకం మామిడి చెట్టుకి ఒక్కో రకం గుర్తు (నిషాన్)ని చెక్కించేవారు. అయితే ఒక రకానికి మాత్రం ఏ గుర్తూ చెక్కించకుండా వదిలేశారు. అదే గుర్తులేనిది (బే నిషాన్). 1790-1940 మధ్యకాలంలో బే నిషా మామిడికి బెనగానపల్లె మామిడిగా పేరు వచ్చింది. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోనూ దాదాపు 285 కి.మీ. మేర ఈ పండ్ల రకాన్ని సాగు చేస్తుంటారు. ఆంధ్రప్రదేశ్‌లోని నూజివీడు ప్రాంతం ఈ పండ్లకు ఫేమస్. ఇక్కడి నుండే వేల టన్నుల్లో ఏటా బంగినపల్లి పండ్లను విదేశాలకు కూడా పంపుతుంటారు. ఈ పండ్లు ఓవల్ ఆకారంలో ఉంటాయి. మన రాష్ట్రానికి గుర్తింపు తీసుకువచ్చిన బంగినపల్లి మామిడి పళ్లకి భౌగోళిక సూచిక (జిఐ) పొందేందుకు రైతులు ప్రయత్నిస్తున్నారు.

పండూరి వారి మామిడి

దక్షిణ భారత్‌లో అతి ప్రాచీన మామిడి రకాల్లో పండూరి మామిడి ఒకటి. మామిడి కాయల రుతువు ఈ రకం మామిడితోనే ప్రారంభమవుతుందనేది కొన్ని ప్రాంతాల్లో మాట. దీని పుట్టుపూర్వోత్తరాల గురించిన ఆధారాలు లభించకపోయినా ఆంధ్ర ప్రాంతపు రాజులు తమ వనాల్లో ఈ రకం పండ్లను ఎక్కువగా పెంచుకున్నట్లు ఆధారాలున్నాయి. పశ్చిమ గోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం వెలగదురు గ్రామ పరిసర ప్రాంతాల్లో పురాతన పండూరి వారి మామిడి చెట్టును గుర్తించారు. దీని ఆవిర్భావం గురించి అక్కడి ప్రజల్లో ఎన్నో కథనాలు వినబడతాయి. ఉభయగోదావరి జిల్లాల్లో ఇప్పటికీ రాజుల కాలం నాటి చెట్ల ఆనవాళ్లు కనిపిస్తాయి. పండూరి వారి మామిడిని అంతరించిపోతున్న మామిడి జాతిగా ఇటీవల అటవీ శాఖ అధికారులు గుర్తించారు. వీటిని కాపాడేందుకు తగిన జాగ్రత్తలు చేపట్టడంతో ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లా కడియపులంక నర్సరీలో పండూరి వారి మామిడిని అమ్ముతున్నారు. అంటు కట్టు (గ్రాఫ్టింగ్) పద్ధతిలో ఈ రకం మొక్కలను వ్యాప్తి చేయటంతో నేడు ఉభయగోదావరి జిల్లాల్లో ఇవి విస్తరిస్తున్నాయి. ఈ రకం మామిడి చెట్లు దాదాపు 300 సంవత్సరాలు జీవించి ఉంటాయి. వంద అడుగుల ఎత్తు ఎదిగే ఈ మొక్కలను ప్రపంచంలో అత్యంత ఎత్తైన చెట్లలో ఒకటిగా చెప్పొచ్చు. పశ్చిమ గోదావరి జిల్లా తణుకు పరిసర ప్రాంతాల్లో చాలా పురాతనమైన పండూరి వారి మామిడి చెట్లు ఉన్నాయి. ఈ మామిడి పప్పు, పచ్చళ్లకు ఉపయోగించే ఇతర మామిడి రకాల్లానే



పరిమాణంలో చిన్నగా ఉంటుంది. పండూరి వారి మామిడి మగ్గే సమయంలో ఇతర మామిడి రకాల్లా పసుపు రంగులో ఉండదు.

నోరూరించే మామిడి తాండ్ర

మామిడి కాయలు, పళ్లతో తయారు చేసే పచ్చళ్లు, సలాడ్స్, జ్యూస్, ఐస్‌క్రీమ్, లస్సీ, కేకులు, కుకీస్, అమ్‌చూర్, హల్వా, డెసర్ట్స్ వంటి రకరకాల పదార్థాలతోపాటు దేశీయంగా తయారయ్యే మామిడి తాండ్రకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ ఉంది. పక్వానికొచ్చిన మామిడి పండ్ల రసాన్ని సేకరించి అందులో సరిపడినంత చక్కెర కలిపి ఈ మిశ్రమాన్ని ప్రత్యేకమైన వెదురు చాపలపై పరిచి ఎండబెడతారు. ఆరే కొద్దీ ఈ మిశ్రమాన్ని మళ్లీ మళ్లీ పోస్తుంటారు. పొరలు పొరలుగా ఏర్పడిన ఈ తాండ్ర పూర్తిగా ఎండేసరికి ఒక మందపాటి ఆకారంలోకి మారుతుంది. చిన్న చిన్న బిళ్లల రూపంలో తాండ్రను తయారు చేయడంలో ఎంతోమంది శ్రమిస్తారు. తాండ్రను ఎండబెట్టేందుకు వారు ఉపయోగించే ఒక్కో చాప ద్వారా 60 కేజీల తాండ్ర తయారవుతుంది.

భలే భీమాళి

విజయనగరం జిల్లా లక్కవరపుకోట మండల పరిధిలోని భీమాళి గ్రామం తెలుగు రాష్ట్రాల్లో మామిడి తాండ్ర తయారీకి ప్రసిద్ధి. ఈ గ్రామంలో 90 శాతం మందికి మామిడి తాండ్ర తయారీయే జీవనోపాధి. సుమారు 10 లక్షల కేజీల మామిడి తాండ్ర ఈ ఒక్క గ్రామం నుంచే ఉత్పత్తి అవుతుంది. భీమాళి గ్రామంతో పాటు చుట్టు పక్కల గ్రామాల్లో కూడా తరతరాలుగా తయారీ ఉండడంతో అక్కడ తాండ్ర తయారీ ఒక కుటీర పరిశ్రమగా నెలకొంది. దాదాపు నాలుగొందల కుటుంబాలు తాండ్ర తయారీలో పాల్గొంటున్నాయంటే లక్కవరపు కోట మండలంలోని గ్రామాలు తాండ్ర తయారీకి పెట్టింది పేరనే విషయం వేరే చెప్పనవసరం లేదు.

అలాగే ఉత్తర భారత దేశంలో అమ్‌చూర్‌ని ఎక్కువగా వినియోగిస్తారు. పుల్లటి రకం మామిడి కాయలను ముక్కలు చేసి కొన్ని రోజులు ఎండబెట్టి పొడిగొడతారు. దీన్ని చిన్న చిన్న ప్యాకెట్ల రూపంలో అమ్ముతారు. అక్కడి వారి వంటకాల్లో ఆమ్‌చూర్‌ని ఎక్కువగా వినియోగిస్తారు. కొన్ని ఆంధ్రా వంటకాల్లోనూ ఆమ్‌చూర్ రుచి తగులుతుంటుంది. మామిడి ముక్కల్ని ఎండబెట్టి పొడిగొట్టి తయారుచేసిన అమ్‌చూర్ పొడి ఏడాది పొడవునా నిల్వ ఉంటుంది. అందుకే మీరూ తియ్యటి సీజనల్ మామిడి పండును తెచ్చుకుని లాగించేయండి.

చెత్తకి ఓ లెక్కుంది

ఆహార వృధాని నియంత్రించేందుకు ఒక్కో దేశం ఒక్కో విధానాన్ని అవలంబిస్తుంటే దక్షిణ కొరియా మాత్రం ఆహారాన్ని ఎలా పడితే అలా పడేయకుండా ఉండేందుకు కొత్త ఆలోచన చేసింది. నివాస గృహాల ముందు కొన్ని డబ్బాలను ఏర్పాటు చేసింది. డబ్బులు చెల్లించి వీటిలో చెత్త పడేయాలి. చెల్లించే పద్ధతిలోనూ మూడు రకాలున్నాయి. అధునాతన పద్ధతిని ఉపయోగించి ఏర్పాటు చేసిన ఈ డబ్బాల్లో చెత్త పడేసేందుకు ఒక్కొక్కరికీ (రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్) గుర్తింపు కార్డులను ఇస్తారు. వారి పర్సనల్ ట్యాగ్‌తో అనుసంధానించబడిన ఈ కార్డులను ఉపయోగించి ఆ డబ్బాల్లో ఆహార పదార్థాలను పడేయాల్సి ఉంటుంది. ఎంత చెత్త పడేశారనేది వాళ్ళ అకౌంట్‌లో నమోదవుతుంది. ఇలా నెల రోజులు కార్డు సాయంతో ఆహార పదార్థ వ్యర్థాలను ఆ డబ్బాల్లో పడేయొచ్చు. నెలాఖరులో మాత్రం మొత్తంగా నమోదైన వ్యర్థాలకి సదరు వినియోగదారులు డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. బార్‌కోడ్ పద్ధతిలో చెత్త డబ్బాల వద్దే ఉండే స్టిక్కర్లను కొని వాటిని వినియోగించుకునేది మరో పద్ధతి. ఓ రకంగా జరిమానాలానే ఉన్న ఈ పద్ధతికి జడిసి ఆహారం బాగున్న వాటిని ఆకలితో ఉండే వారికి అందించడం, చెత్తలో నీరు లేకుండా జాగ్రత్త పడడం, వీలైనంతగా వ్యర్థాలను తగ్గించు కోవడం వంటి జాగ్రత్తలు పాటిస్తున్నారు. అక్కడ రెస్టారెంట్లు కూడా బాధ్యతగా మెలగడంతో 2008లో 5.1 మిలియన్ టన్నులుగా నమోదైన ఆహార వ్యర్థాలు 2014లో 4.82 మిలియన్ టన్నులకు తగ్గింది. ఆరేళ్లలో భారీగా పెరగాల్సింది పోయి తగ్గడం గొప్ప ముందడుగే.

నైన్టీస్ గ్రామం

ఎక్కడైనా తొంభైలు దాటి సెంచెరీలోకి అడుగు పెట్టిన బామ్మలు, తాతయ్యలు ఉంటే వారి పేర్లు రికార్డుల్లో నమోదవుతాయి. అవి ప్రస్తుతం ఒక వింతలా అనిపిస్తున్నా ఇకారియాలోని గ్రీక్ దీవుల్లో మాత్రం సాధారణ విషయం. ఆ ప్రాంతంలో ప్రతి కుటుంబంలో 90లు దాటిన ఒకరిద్దరు వృద్ధులు కనిపిస్తారు. ఇక సెంచరీలు దాటిన వారైతే చాలా మందే ఉన్నారు. వయసు మీద పడిన ఈ వృద్ధుల్లో క్యాన్సర్, డిప్రెషన్, గుండె జబ్బుల లక్షణాలు కూడా చాలా తక్కువగానే కనిపిస్తున్నాయి. అక్కడి అడవుల్లో లభించే పళ్ళు, కూరలు, నేలలో పండించే దుంపలు, బీన్స్ వంటి పోషక విలువలున్న పదార్థాలు వీరి ఆహారంలో భాగమవడంతో వీళ్ళ ఎక్కువకాలం జీవిస్తున్నట్లు అక్కడి విశ్వవిద్యాలయ మెడికల్ స్కూల్ నిర్వహించిన పరిశోధనల్లో వెల్లడైంది. అంతేకాదు తక్కువగా తీసుకునే కాఫీతో పాటు వారి పగటి పూట అప్పుడప్పుడు ఓ కునుకు తీయడం కూడా వీరి ఆరోగ్య రహస్యమని అంటున్నారు. గుండె సంబంధిత వ్యాధులు కూడా మిగిలిన యూరోపిన్ దేశాల వారికంటే వీరిలో తక్కువగా నమోదయ్యాయి. మిగతా దేశాల మాదిరి అందరూ ఉన్నా కూడా వృద్ధాప్యంలో కేర్ సెంటర్‌లలో గడపకుండా సొంత కుటుంబంతో కలిసి ఉండటం వల్ల కూడా మానసిక ఆరోగ్యానికి మేలు చేస్తోందని తేలింది. ఆరోగ్యవంతమైన ఆహార అలవాట్లు, జీవనశైలితో పాటు కుటుంబంలో ఆహ్లాదక ర వాతావరణం ఉండడంతో ఇక్కడ అందరూ ఎక్కువ కాలం జీవిస్తున్నారు.



సెల్ ట్రాఫిక్ సిగ్నల్స్

జర్మనీ యువత స్మార్ట్‌ఫోన్లలో నిమగ్నమై పోతుండటంతో అక్కడ ప్రమాదాలు ఎక్కువయ్యాయి. అగస్‌బర్గ్ పట్టణంలో ట్రాఫిక్ సిగ్నల్స్‌ని కూడా పట్టించుకోకుండా యువత చాటింగ్ చేసుకుంటూ రోడ్డు మీదకు వచ్చేస్తోంది. ప్రమాదాలను నియంత్రించేందుకు అగస్‌బర్గ్ అధికారులు సెల్‌ఫోన్‌లని చూస్తూ రోడ్డు దాటేవారికి కనిపించే విధంగా రోడ్డు మీద కొన్ని ట్రాఫిక్ లైట్లను అమర్చారు. ట్రామ్ వచ్చేప్పుడు ఎరుపు రంగు లైట్లు వెలుగుతాయి. అంటే సెల్‌ఫోన్‌లో మునిగితేలే వారిని ఇవి ఎలర్ట్ చేస్తాయి. వీటిని అమర్చడం ద్వారా కొందరు స్థానికులు సంతోషాన్ని వ్యక్తం చేస్తే మరికొందరు మాత్రం ఈ లైట్లు వారిని మరింతగా సెల్‌ఫోన్ పిచ్చిలో పడేలా చేస్తాయని అంటున్నారు. చాలా మందికి ఈ లైట్లు వెలిగేది ట్రామ్ వచ్చేటపుడనే సంగతి కూడా తెలీదు.

'అనుష్కా'ంతం



Anushka Sharma

అనుష్క శర్మ..పేరులో ఆకర్షణో..తన కళ్లు చేసే మాయో ఏమో గానీ ప్రేక్షకులను తన అభినయంతో ఇట్టే ఆకట్టుకుంటోంది. తన సినిమాలంటే అభిమానులు అయస్కాంతంలా అతుక్కు పోతుంటారు. ప్రపంచ స్థాయి మోడల్ కావాలని చిన్ననాటి నుంచీ తపించిన అనుష్క అనుకోకుండా నటిగా మారింది. ఆమె చేస్తున్న పని ఏదైనా దానిలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని నిరంతరం కృషి చేస్తూ ఉంటుంది. బాలీవుడ్‌లో లింగ వివక్షకు వ్యతిరేకంగా తన గొంతు వినిపిస్తున్న కథానాయికల్లో ఈమె ఒకరు.

- ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఓ ఆర్మీ ఆఫీసర్ కల్నల్ కుటుంబంలో 1988 మే ఒకటో తేదీన అనుష్క శర్మ జన్మించింది. విద్యాభ్యాసం అంతా ఆర్మీ పాఠశాలలోనే పూర్తయింది.
- చిన్నతనంలోనే మోడలింగ్‌పై మోజు పెంచుకుంది. అది కాకుంటే జర్నలిస్ట్‌గా ఎదగాలని అనుకునేది. దాని కోసం నిరంతరం తనను తాను సిద్ధం చేసుకునేందుకు ప్రయత్నించేది.
- 15 ఏళ్ల వయసులోనే పేరుగాంచిన మోడలింగ్ కన్సల్టెంట్‌లో శిక్షణ తీసుకుంది. ఫ్యాషన్ డిజైనర్‌గా 2007లో తన కెరీర్‌ను ప్రారంభించింది.
- తన కలను నెరవేర్చుకోవడానికి తన తల్లిదండ్రులు నిత్యం సహకారం అందించారని ఇప్పటికీ చెబుతూ ఉంటుంది.
- 'రబ్ నే బనా దే జోడి' (2008) చిత్రం కోసం యశ్‌రాజ్ ఆడిషన్స్‌ను నిర్వహించి కథానాయికగా అనుష్కను ఎంపిక చేశారు.

- ఆదిత్యా చోప్రా దర్శకత్వం వహించిన ఆ చిత్రంలో షారుఖ్ ఖాన్‌తో కలిసి నటించే అవకాశం దక్కింది. మొదటి చిత్రంతోనే నటనతో ప్రేక్షకులను ఆకట్టుకోగలిగింది.
- ఆ చిత్రంలో నటనకు ఆమె ఉత్తమ నటి విభాగంలో ఫిల్మ్‌ఫేర్‌కు నామినేట్ అయింది.
- కెరీర్ ప్రారంభంలోనే యశ్‌రాజ్ ఫిల్మ్స్‌లో మూడు చిత్రాల్లో నటించే అవకాశం దక్కింది.
- 2010లో సైలెంట్‌గా విడుదలై పెద్ద గోల చేసిన స్లీపర్ హిట్ 'బ్యాండ్ బాజా బారాత్' చిత్రం ఆమె కెరీర్‌ను మలుపు తిప్పింది.
- 2012లో యశ్‌రాజ్ చోప్రా దర్శకత్వంలో వచ్చిన 'జబ్ తక్ హై జాన్' చిత్రానికి ఉత్తమ సహాయ నటి అవార్డు లభించింది.
- సైన్స్ ఫిక్షన్ కామెడీ, ఫిలాసఫికల్ మూవీ 'పీకే'లో అమీర్ ఖాన్‌తో కలిసి నటించింది. ఈ చిత్రంలో జర్నలిస్ట్ పాత్రలో ఆమె కనిపిస్తుంది. కథాగమనం ఆమె పాత్రపై ఆధారపడి సాగుతుంది. సినిమా భారీ వాణిజ్య చిత్రంగా చెప్పుకోవచ్చు. అది అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచిపోయింది.
- హీరోయిన్‌గా చేస్తూనే సినిమాలను కూడా నిర్మిస్తోంది అనుష్క. ఆమే నటించిన 'ఎన్‌హెచ్ 10' సినిమా నిర్మాతల్లో ఆమె ఒకరు.
- ప్రస్తుతం సుల్తాన్, యే దిల్ హై ముష్కిల్, ఫిలౌరి చిత్రాల్లో చేస్తోంది.
- 'సుల్తాన్'లో సల్మాన్ ఖాన్ సరసన చేస్తోంది. ఇందులో మల్లయోధురాలుగా కన్పించబోతోంది. ఈ పాత్ర కోసం ప్రత్యేకంగా ఆరు వారాలు పాటు శిక్షణ కూడా తీసుకుంది.
- తన జీవితాన్ని మార్చేసిన మోడలింగ్ ఆమె చేసే సినిమాల్లో ఆ పాత్ర చేసే అవకాశం వస్తే దాన్ని చేజార్చుకోనని చెబుతూ ఉంటుంది.
- వివిధ అవార్డుల కోసం అనుష్క శర్మ పేరు వివిధ విభాగాల్లో 19 సార్లు నామినేట్ అయితే వాటిల్లో 10సార్లు అవార్డులు వరించాయి.
- ఇప్పటికీ చిన్నపిల్లల మనస్తత్వమే. మిఠాయిలు ప్యాక్ చేసిన కవర్లను సేకరించడం చిన్నపటి నుంచీ హాబీ. ఇలా సేకరించినవన్నీ చిన్నపిల్లలా షూలు పెట్టుకునే చిన్నపాటి బాక్స్‌ల్లో దాచుకుంటుంది. ఓ సారి వాటిని అనుష్క అమ్మ చూసి కంగారు పడిపోయింది కూడా. అప్పటి నుంచి ఆ అలవాటును మానుకుంది. ఇప్పటికీ ఈమెకు సెర్లాక్ తినడం అంటే మహా ఇష్టం.
- పాకిస్తానీ చిత్రాల్లో నటించే అవకాశం వస్తే చేయడానికి తానెప్పుడూ సిద్ధమేనని ఇటీవల ఆమె ప్రకటించింది. అక్కడ కూడా ఆమెకు విపరీతమైన అభిమానులు ఉన్నారు.
- అన్నయ్య కరణేష్ నేవీ ఉద్యోగి. ఈ జాబ్‌కు ముందు రాష్ట్ర స్థాయి క్రికెట్ జట్టులో ఆటగాడు. అలా అనుష్కకు క్రికెట్ పిచ్చి ఎక్కింది. బాగా క్రికెట్ ఆడే వారంటే ఎక్కువగా అభిమానిస్తానని గతంలో చెప్పింది కూడా.

ఇష్టమైనవి

- రంగు : నలుపు, ప్రదేశం : గోవా, నటుడు : షారుఖ్ ఖాన్. నల్లటి దుస్తులు వేసుకోవడమంటే ఈమెకు మహా సరదా.

- కొప్పుశెట్టి దేవరాజు

మా సూపర్ పవర్ సైగల భాష.. మరి మీదేంటి? ముంబైలోని 'మిర్చి అండ్ మైమ్' రెస్టారెంట్‌కు వెళితే అక్కడి స్టాఫ్ యూనిఫామ్‌లపై కస్టమర్లకు కొట్టొచ్చేలా కనిపించే ప్రశ్న. మూగ, చెవిటి వారు మాట్లాడుకునే సైగల భాషే సూపర్ పవర్ అంటారు రెస్టారెంట్ యజమానులు ప్రశాంత్ ఇషార్, అనూజ షా. ఇంతకీ ఆ ప్రశ్నే ఎందుకు వేస్తున్నారంటే అక్కడి స్టాఫంతా కూడా మూగ చెవిటి వారే. కస్టమర్ల దగ్గర ఆర్డర్ తీసుకోవడం, వడ్డించడం అంతా ఓ మైమ్ ప్రదర్శనలా ఉంటుంది.

సైగల విందు

వంటకాల రుచే ఎక్కువ మాట్లాడాలి కానీ సర్వర్లు మాట్లాడాల్సిన అవసరం లేదంటారు ప్రశాంత్, అనూజ్. ఇదో సామాజిక ప్రయోగం మాత్రమే కాకుండా వినూత్న శైలి అని కూడా తమ రెస్టారెంట్ గురించి చెబుతారు. సాధారణంగా చెవిటి, మూగ సమస్యలతో బాధపడుతున్న వారికి వృత్తి, ఉద్యోగాల్లో అనేక సవాళ్లుంటాయి. వాటిని అధిగమించి కెరీర్‌లో ముందుకు దూసుకుపోతున్న వాళ్లు అనేక మంది ఈ ఇద్దరు మిత్రులకు తారసపడ్డారు. టొరొంటోలోని 'సైన్స్' అనే రెస్టారెంట్ కూడా వీరి ఆలోచనకు బలాన్నిచ్చింది. అందులోను ఇదే తరహాలో సైలెంట్‌గా రెస్టారెంట్ నడుస్తుంది. ఆర్డర్ తీసుకునే దగ్గర నుంచి వడ్డించడం వరకు మాటలతో అవసరమే లేకుండా పని జరిగిపోతుంది. మరి ఇదే టెక్నిక్‌ను ఉపయోగించి ఇబ్బందుల్లో ఉన్న వారికి ఉపాధి ఎందుకు చూపలేమని మిత్రులిద్దరూ చర్చించుకున్నారు. వారి ఆలోచనే మిర్చి అండ్ మైమ్‌గా వెలిసింది. ముంబై సబర్బన్‌లోని పోవైలో ఉండే ఈ రెస్టారెంట్‌ను చాలా కళాత్మకంగా తీర్చిదిద్దారు. అది నిశ్శబ్దాన్ని మరింత గ్లామరైజ్ చేస్తుంది. మెనూ చూసుకుని వెయిటర్ అని అరవకుండా సింపుల్‌గా చేయెత్తితే చాలు నవ్వుతూ స్టాఫ్ టేబుల్ వద్దకు వచ్చి ఆర్డర్ తీసుకుంటారు. మూగ, చెవిటితనమనేది లోపం కాదని, సంభాషణకు వాడే సైగల భాషే ఓ సూపర్ పవర్ అనే విషయం ఓ లంచ్‌కో, డిన్నర్‌కో ఆ రెస్టారెంట్‌కు వెళితే అర్థమవుతుంది. బిజీ అవర్లలోను ఏ మాత్రం నవ్వు చెదరకుండా అక్కడి స్టాఫ్ అందించే ఆతిథ్యానికి కస్టమర్లు ఫిదా అవ్వాల్సిందే. మరోసారి తప్పకుండా వంటకాల్ని రుచి చూడాల్సిందే. మొత్తం 80 సీట్లుండే ఈ రెస్టారెంట్ ఈ తరహాలో దేశంలోనే మొదటిది. మొత్తం 27 మంది స్టాఫంతా కూడా ప్రత్యేక సామర్థ్యమున్నోళ్లే (మూగ, చెవిటి వారే). మిర్చి అండ్ మైమ్ గురించి తెలుసుకున్న తర్వాత ఇలాంటి మరిన్ని రెస్టారెంట్‌లు అక్కడక్కడ ప్రత్యక్షమయ్యాయి. ఎటికెట్స్‌ను కచ్చితంగా అమలు చేసే ఈ రెస్టారెంట్‌లోకి ప్రవేశించగానే ఒక హోస్టెస్ చిరునవ్వుతో పలకరించి ఆ రోజు రిజర్వ్ అయిన టేబుల్స్ సమాచారమున్న డే బుక్‌ను చూపిస్తుంది. అవి మినహా మిగతా టేబుల్స్‌లో ఏదో ఒక దాన్ని ఎంచుకుంటే ఆ టేబుల్ వద్దకు తీసుకువెళతారు. మెనూ కార్డ్‌లో ఒక్కో వంటకానికి ఒక్కో సైగ సంకేతముంటుంది. అలానే ఉప్పెంత ఉండాలి, పెప్పర్ ఎంత చల్లాలి, రోస్ట్ చేయాలా వద్దా ఇలా ఎవరి రుచికి తగ్గట్టు వాళ్లు ఆర్డర్ చేసేందుకు కూడా సంకేతాలుంటాయి. ఏ మాత్రం తికమక లేకుండా చాలా తేలిగ్గా వ్యక్తపరిచేలా వీటిని రూపొందించారు. 15-20 నిమిషాల్లో వంటకం పూర్తయి టేబుల్ వద్దకు చేరుకుంటుంది. అవి ఆస్వాదించాక బాగుంటే, ఆ విషయాన్ని చెఫ్‌కు చెప్పాలంటే తమ గెడ్డాన్ని కుడి చేత్తో తాకితే సరి. మెచ్చుకోలును అలా చెప్పొచ్చని మెనూ కార్డులోనే ఉంటుంది. సంపాదన అంటే కేవలం ఆస్తులు వెనకేసుకోవడం కాదని ఇలా ఏదో ఒక రకంగా సమాజానికి ఉపయోగపడేలా వ్యాపారాల తీరుండాలని ఈ ఇద్దరు మిత్రులు వాదిస్తారు. అప్పుడే సంపాదనలో తృప్తి కలుగుతుందంటారు. 2018 కల్లా ఇలాంటి 21 మైమ్ రెస్టారెంట్‌లను విస్తరించే ఆలోచనలో ఉన్నారు. కేవలం మన దేశంలోనే కాక సింగపూర్, దుబాయ్, లండన్‌లకు కూడా ఈ తరహా రెస్టారెంట్‌లను పరిచయం చేయాలని తలపోస్తున్నారు. మరికొందరు వ్యాపార వేత్తలు ఈ తరహా సామాజిక వ్యాపారాల బాట పట్టాలని కోరుకుంటున్నారు. ఆతిథ్య రంగంలో 20 ఏళ్ల అనుభవమున్న ఇసార్ లండన్‌లో నడుస్తోన్న భారతీయ రెస్టారెంట్‌లు 'చట్నీ మేరీ', 'అమాయ'కు జనరల్ మేనేజర్‌గా పనిచేశారు. తమ మైమ్ స్టాఫ్‌లోని అద్భుతమైన ప్రతిభను వెలికి తీసేందుకు ప్రత్యేక కార్యక్రమాలను కూడా రూపొందిస్తున్నారు ఇసార్. ముంబైలోని రోచిరామ్ టి.థడాని బధిరుల ఉన్నత పాఠశాల, ముంబై ఎన్.ఎ.ఎస్.ఈ.ఓ.హెచ్. శాఖ నుంచి అభ్యర్థుల్ని ఎంపిక చేశారు. వారికి సైగల భాష నిపుణులు క్లైడ్ కాస్టెల్లినో చేత శిక్షణనిప్పించారు. డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సాయం కూడా తీసుకున్నారు. 14 వారాల పాటు ఆతిథ్య రంగంలోని వివిధ క్షేత్రాలకు చెందిన ప్రముఖులతో పలు అంశాలపై తర్ఫీదునిప్పించారు. వీళ్లు తమ సైగల్ని ఎంతో నేర్పుగా ఉపయోగిస్తుంటారు. స్టాఫ్‌లో ఒకరైన రోహిత్ కుమార్ పాటిల్ కంప్యూటర్ 'సీ' లాంగ్వేజీ ప్రోగ్రామర్ రెస్టారెంట్ ఉద్యోగిగా కొత్త ఇన్నింగ్స్ మొదలుపెట్టాడు. ఆయనకు మిగతా సభ్యులు 'సీ' అనే గుర్తులో కుడి అరచేయి వేళ్లను మడిచి పేరు పెట్టారు. పాటిల్ ప్రస్తావన వస్తే అలానే సంకేతమిస్తారు.



రాత్రి సమయాల్లో ఒంటరిగా బస్సు ఎక్కాలంటేనే చాలా మంది మహిళలు తటపటాయిస్తుంటారు. అలాంటిది ఆ సమయంలో బస్సు నడపడమంటే మహిళలకి ఒక సవాల్. అలాంటిది దేశంలో అప్పటికింకా మహిళల ఆలోచనలోనే లేని బస్సు డ్రైవర్ వృత్తిని చేపట్టింది వసంత కుమారి. ఆమె నిర్ణయం ఇప్పుడు ఎంతోమంది మహిళలు ధైర్యంగా స్టీరింగ్ పట్టేలా డ్రైవ్ చేసింది. దేశపు తొలి మహిళా డ్రైవర్ ప్రయాణమిది.

తొలి మహిళా బస్ డ్రైవర్

పద్నాలుగేళ్ల వయసులో తొలిసారి వసంత చక్రాలపై సవారీ చేసింది. అప్పట్లో డ్రైవింగ్‌పై మహిళలెవరూ ఆసక్తి చూపేవారు కాదు. డ్రైవింగ్ మగవారికే పరిమితమైన వృత్తిగానే అందరూ భావించేవాళ్లు. వసంతకి మాత్రం ఇదేమీ అసాధ్యంగా తోచలేదు. ఎంతో తేలిగ్గా డ్రైవింగ్ నేర్చుకుంది. అలా చిన్నతనంలో సరదాగా నేర్చుకున్న డ్రైవింగ్ పెద్దయ్యాక తన కుటుంబ పోషణకి ఆసరాగా నిలుస్తుందని వసంత కూడా ఎప్పుడూ ఊహించలేదు. కన్యాకుమారిలో వసంత కుమారి పుట్టి పెరిగింది. చిన్న వయసులోనే తల్లి చనిపోవడంతో తండ్రి మళ్లీ పెళ్లి చేసుకున్నాడు. వసంతకి 19వ ఏట భార్య చనిపోయిన వ్యక్తితో తల్లిదండ్రులు ఆమెకి వివాహం జరిపించారు. అప్పటికే నలుగురు పిల్లలు కలిగున్న అతను నిర్మాణ రంగంలో కూలి పనిచేస్తుండేవాడు. వసంతతో వివాహమయ్యాక మరో ఇద్దరు పిల్లలు పుట్టారు. కూలికెళితే వచ్చే డబ్బు కుటుంబ పోషణకి ఏమాత్రం సరిపోక కొన్నిసార్లు పస్తులుండాల్సొచ్చేది. కుటుంబాన్ని పోషించటానికి వసంత ఉద్యోగం చేయాలనుకున్నా ఆమెకు చదువులేకపోవడంతో ఉపాధి లభించడం కష్టమైంది. అన్ని విషయాల్లో ఎంతో చురుగ్గా ఉండే వసంత కన్యాకుమారిలోని రీతాపురం చర్చిలోని మహిళా మండలి సెక్రటరీగా ఎన్నుకోబడింది. ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 30 శాతం రిజర్వేషన్ ఉండాలనేది అప్పుడు రాజకీయ చర్చల్లో ఉన్న అంశం. ఆ సందర్భంలోనే కొంతమంది మిత్రులు ఆమెకి బస్సు డ్రైవర్ ఉద్యోగానికి దరఖాస్తు పంపాలని సూచించారు. ఆ మాటలు తనలో కొత్త ఉత్తేజాన్ని నింపాయి. అప్పటికే వసంత భారీవాహనాలు నడపడంలో ట్రయినింగ్ పూర్తి చేసుకుని లైసెన్సు కూడా పొందింది. బస్సు డ్రైవర్ ఉద్యోగానికి అర్జీ పెట్టుకుంది. అప్పట్లో ప్రపంచం మొత్తం మీదా మహిళా డ్రైవర్లు ఎందరున్నారంటే వేళ్ల మీద లెక్కించొచ్చు. ఈ వృత్తిలో పురుషులకి ధీటుగా వసంత ఎలా నిలబడగలదనేది అధికారుల సందేహం. తను ఎంతగా నచ్చజెప్పినా ఆమెకు ఉద్యోగం ఇవ్వడానికి అధికారులు ఇష్టపడలేదు. ప్రయత్నించిన ప్రతి సారీ అపజయాలే ఎదురైనా వసంతకుమారి ఆత్మస్థైర్యాన్ని కోల్పోలేదు. ఒక మహిళా శక్తి అయితే తన మనోభావాల్ని త్వరగా అర్థం చేసుకోగలుగుతుందనుకుంది వసంత. అప్పటి తమిళనాడు ముఖ్యమంత్రి జయలలితను కలిసి తనకు ఉద్యోగం మంజూరు చేయాలని కోరాలనుకుంది. ఎన్ని ప్రయత్నాలు చేసినా ఆమెను కలిసే అవకాశం మాత్రం లభించలేదు. పట్టు వదలకుండా ప్రయత్నించిన విజయకుమారి జయలలితను కలిసి "నేను బస్సు నడపాలనుకుంటున్నాను" అని ధైర్యంగా చెప్పింది. అమె మాటలు జయలలితకు ఆశ్చర్యాన్ని కలిగించాయి. వసంత ధైర్యానికి ఆకర్షితురాలయిన ముఖ్యమంత్రి... వసంతకి డ్రైవింగ్ పరీక్ష నిర్వహించి ఫలితాల్ని తనకు పంపాలని అధికారులను ఆదేశించారు.

పరీక్ష నెగ్గి.....

డ్రైవింగ్ పరీక్ష సమయంలో ఎనిమిది ఆకారంలో బస్సు నడపాల్సిందిగా సూచించారు అధికారులు. వసంత డ్రైవింగ్ ప్రారంభించగానే ఏదైనా ప్రమాదం జరుతుందని అధికారులందరూ దూరంగా నిలబడ్డారు. వసంత మాత్రం ఎంతో తేలిగ్గా టెస్టులో విజయాన్ని సాధించింది. డ్రైవింగ్‌లో తను చూపిన ధైర్యానికి ఆశ్చర్యంతో నోరెళ్లబెట్టడం అధికారుల వంతైంది. అధికారికంగా ఒక్కో పరీక్షలో నెగ్గుతూ వచ్చిన వసంతకుమారి 1993 మార్చి 30న తమిళనాడు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో డ్రైవర్‌గా నియమితులయ్యారు. డ్రైవింగ్ చేసేప్పుడు రోడ్డుపై ఎన్నో అవాంతరాలను ఎదుర్కోవాల్సి ఉంటుందంటూ కొందరు హితబోధలు చేశారు. ఎలాంటి కష్టతరమైన మార్గాలైనా తన ధైర్యం ముందు మంచి బాటలుగా మారిపోయాయి. ఉద్యోగ రీత్యా కుటుంబంతో గడిపే సమయం కూడా తక్కువగా లభించేది. కొన్నిసార్లు ఇరుగుపొరుగు వారి వద్ద పిల్లల్ని విడిచిపెట్టి ఉద్యోగానికి పరుగులు తీయాల్సొచ్చేది. ఇక బస్సు నడిపే మార్గాల్లో ఆమెకి ఎలాంటి వెసులు బాటూ లేదు. మగవారితో సమానంగా ఎలాంటి మార్గాల్లోనైనా బస్సు నడిపి అందరి ప్రశంసలూ అందుకుంది. డ్రైవింగ్‌తో 23 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణం చేసిన వసంతకుమారి ఆసియా ఖండంలోనే తొలి మహిళా డ్రైవర్. ఆమె 2017 ఏప్రిల్‌లో రిటైర్‌మెంట్ పొందనున్నారు. ప్రస్తుతం ఎందరో మహిళలు డ్రైవింగ్ వృత్తి చేపడుతున్నా వత్తిడి తట్టుకోలేక ఇతర విభాగాల్లోకి మారుతున్నారు. మహిళల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు తానే ఒక మహిళా డ్రైవింగ్ స్కూల్‌ని నిర్వహించాలనుకుంటున్నారు వసంత కుమారి. డ్రైవింగ్ మీద మక్కువ పెంచుకున్న వసంత అధికారికంగా రిటైర్ అయ్యాక కూడా ఏదైనా విద్యాసంస్థలో బస్సు డ్రైవర్‌గా చేరి తన డ్రైవింగ్ ప్రస్థానాన్ని కొనసాగించాలనుకుంటున్నారు. సాటి మహిళలకు మార్గదర్శిగా నిలిచిన వసంత రెయిన్ డ్రాప్స్ ఉమెన్ ఎఛీవర్ అవార్డును అందుకున్నారు.

విరగబూసిన మా ఇంటి పూదోట

మా ఇంటి పూదోట
రచయిత: కాండ్రేగుల శ్రీనివాసరావు
వెల: 260/-
ప్రతులకు: హా.నెం.17-116
శాంతి కళ్యాణ మండపం వెనుక
పెందుర్తి పోస్ట్, విశాఖపట్నం.

రచయితలకు కథలను రాయటం సులభమే. కాని తాను రాసిన కథలతో పాఠకులను మెప్పించటం కష్టం. అలా మనస్సుకు హత్తుకుపోయేటట్లు కథలు రాయటానికి ప్రయత్నిస్తారు రచయితలు. వారిలో కొద్ది మంది మాత్రమే విజయం సాధిస్తారు. అలా పాఠకుల మనస్సు చేరే విధంగా కథలను మలిచారు. కాండ్రేగుల శ్రీనివాసరావు. మా ఇంటి పూదోట కథ సంపుటి ద్వారా మొత్తం 21 కథలున్న ఈ కథాసంపుటిలోని కథలన్నీ వివిధ అంశాలను కథాంశంగా తీసుకుని రాసినవే, ఈ కథలన్నీ వివిధ పత్రికల్లో ప్రచురితమయ్యాయి. ప్రతి కథలోనూ తాను చెప్పదల్చుకున్న విషయాన్ని క్లుప్తంగా, సూటిగా పాఠకుల ముందుంచారు రచయిత. ఇందులోని కథలను పరిశీలిస్తే రచయిత తన చుట్టూ జరిగే సంఘటనలను నిజ జీవితంలో జరిగే సంఘటనలను నిశితంగా పరీక్షించి వాటిని కథా వస్తువుగా స్వీకరించి కథలుగా మలచటంలో రచయిత విజయవంతమైనారు. తరాలు మారుతున్న కొద్దీ మనుషుల్లో వారి ఆలోచనల్లో వచ్చే మార్పు గురించి వివరించే కథ "నాయనమ్మ". ఇందులో తన నాయనమ్మ తరానికి, తన తరానికి మధ్యగల వ్యత్యాసాలను వివరించిన తీరు చదవాల్సిందే. మరో కథలో కొడుకు విదేశాల్లో స్థిరపడి మంచి స్థితిలో ఉన్నాడు. కూతురు ముంబైలో స్థిరపడింది. ఎటువంటి బాధ్యతలు లేని సుఖమైన విలాసవంతమైన జీవనం గడుపుతున్న ధనుంజయకి, ఎదురింట్లో చిన్న సంపాదనతో ఇంట్లో వారంతా కలిసి మెలిసి ఆనందంగా ఉండడం చూసి ఈర్ష్య, అసూయ కలుగుతాయి. ఈర్ష్య, అసూయ వల్ల ధనుంజయ ఎంతటి దిగజారుడు తనానికి దిగుతాడన్న అంశం మీద రాసిన కథ "తొలి కిరణం" నేటి సమాజానికి సంబంధించిన ఈ కథలే యువతీ, యువకులు యుక్త వయస్సులో ప్రేమ పేరుతో ఆకర్షితులై ఇంట్లో పెద్దలను ఎదిరించి వివాహం చేసుకొని తరువాత వారు పడే బాధలు కన్నా తల్లిదండ్రుల మనోవేదన దాని పర్యవసానం గురించి నేటి యువతకు పాత్ర ద్వారా కనువిప్పు కలిగించే కథ " కొత్త జీవితం". ఈనాడు దేవాలయాలను దేవుళ్ళను కూడ రాజకీయం చేస్తున్నారు. కొందరు పెద్దలు, ధర్మకర్తలు, ట్రస్ట్ బోర్డు మెంబర్ల పేరుతో దేవాలయాలకు ఎండోమెంట్ నుండి వచ్చే డబ్బును స్వాహ చేస్తూ దేవుడికి శఠగోపం పెడుతున్నారు. సొంత ఖర్చుతో ఆలయాన్ని నిర్మించి ఆస్తులు, కుటుంబ సభ్యులను కోల్పోయి ఒంటరిగా మిగిలిపోయిన రంగనాథం వంటి వ్యక్తులు ఈ నాటికి చాలా మంది కనిపిస్తారు. అటువంటి వారిని ఉద్దేశించి రాసిన కథ "ధర్మకర్త" సంసారంలో భార్య-భర్తల మధ్య పంతాలు- పట్టింపులు చాలా సాధారణం. కాని అది చిలికి చిలికి గాలి వానై ఇద్దరి మధ్య ఎడబాటు తీసుకొస్తే కలిగే పరిణామాలు ఎలా ఉంటాయో..? దాని పర్యావసానం ఏమిటో...? తెలియజేసే కథ" తరలి రాదా వసంతం". ఇందులో శరీరంలో పటుత్వం వున్నంత సేపే పంతాలు...పట్టింపులు.. శక్తి సన్నగిల్లక చరమాంకానికి చేరినాక అవన్నీ అర్థం లేని చర్యగా గోచరిస్తాయి. రచయిత మాటలు ప్రతి కుటుంబానికి సరిపోతాయి. రేపటి గురించి ఆలోచించకుండా నేటి గురించి మాత్రమే రకరకాల మార్పులకు భయపడక ఆత్మ విశ్వాసంతో సమస్యలను పరిష్కరించుకొనే కొంత మంది వ్యక్తుల జీవితాలకు సంబంధించిన ఈ కథ "జీవన శైలి". ఇక ఇవి గాక మహాలయ అమావాస్య, ప్రాణబంధువు, బతుకు భయం నిర్గమనం, ప్రక్షాళిత, అర్థం కాని మనిషి వంటి అన్ని కథలు చదివి తీరాల్సిందే.

తప్పక చదవాల్సిన వంద కథానికలు

తప్పక చదవాల్సిన వంద కథానికలు
రచయిత: వేదగిరి రాంబాబు
వెల: 250/-
ప్రతులకు: శ్రీ వేదగిరి కమ్యూనికేషన్స్
బ్లాక్-6, ప్లాట్-10, హెచ్.ఐ.జి-1
బాగ్ లింగంపల్లి, హైద్రాబాద్

తెలుగు పాఠకులకు అనేక మంది రచయిత రచయిత్రులకు సుపరిచితమైన పేరు డా॥ వేదగిరి రాంబాబు. ఈయన అనేక రచనలు చేయటమే కాక ఎందరో రచయితలను ప్రోత్సహించారు. ఆధునిక కథానికులకు ఆద్యుడైన గురజాడ అప్పారావు గారంటే ఎనలేని అభిమానానికి గుర్తుగా అనేక కథానికలను పుస్తకాలుగా ప్రచురించారు.గురజాడ వందవ వర్థంతి సందర్భంగా వంద మంది ప్రముఖ రచయిత, రచయిత్రుల కథానికల పరిచయాలను పరామర్శలను వారి భావాలను కూర్చి తెలుగు పాఠకులకు అందించాలనే సంకల్పంతో తీసుకొచ్చిన మహాగ్రంథం తప్పక చదవాల్సిన వంద కథానికలు. ఈ తరం యువతకు కంప్యూటర్లు, చాటింగ్‌లు తప్పితే పుస్తకాలు చదివే అలవాటు లేదు. అటువంటి వారికి పాత తరం రచయితల రచనలు అస్సలు తెలియవు. ఆ తరం నాటి ఎందరో మహా రచయితల కథానికలను ఎంపిక చేసి, నేటితరం యువతీ,యువకులకు పరిచయం చేసే ప్రయత్నం చేశారు. డా॥ వేదగిరి రాంబాబు.

ఈ పుస్తకంలో మొత్తం వంద మంది ప్రముఖ రచయిత, రచయిత్రుల కథలను సంకలన కర్త అసాంతం చదివి, కథ రాసిన రచయిత కథలోని అంశాన్ని కథ శైలిని కథానికలు ఆనాటి అంశాలతో ఆ కథపై తనదైన విశ్లేషణను పాఠకులకు తెలియజేశారు. మొదటగా గురజాడ అప్పారావు గారి కథానికగా మారిన కథతో మొదలై 'హిత శ్రీ' గులాబీ పువ్వు- సిగరెట్ కథానికతో ముగుస్తుంది. వీరందరూ అద్భుత రచనా శైలిగలవారు కావటం విశేషం. మనం ఎప్పుడూ చూడని మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు రాసిన "గొల్లరామవ్వ", విశ్వనాథ సత్యనారాయణ "మీక్షీ దుర్గంలో కుక్క" వనపర్తి వరలక్ష్మమ్మ- కుటీరలక్ష్మీ , చాసో-ఎంపు, తురగా జానకి రాణి 'యాత్ర'. పి.రుక్మిణి భాయి- 'తలుపుముయ్యాలి'. మల్లాది రామకృష్ణశాస్త్రి- మంత్ర పుష్పం,రావిశాస్త్రి- మోక్షం వంటి ఎన్నో కథానికలను పరిచయం చేస్తూ వాటి గురించి విశ్లేషించిన తీరును అందరూ చదవాల్సిందే. ఇంత మంది రచయితల కథలనుసేకరించి వాటిని విశ్లేషించి ఆ కథానికలను నేటి తరానికి పరిచయం చేయటం గొప్ప విషయం. ఎందరో మహానుభావుల కలాల నుండి జాలు వారిన ఆణిముత్యాల వంటి కథానికలను చదివి తీరాల్సిందే.

- విష్ణుభొట్ల రామకృష్ణ

వలస పక్షుల పస

మన రాష్ట్రంలోని కొల్లేరు సరస్సుకు ఏటా చలికాలంలో లక్షన్నరకు పైగా పెలికాన్, పెయింటెడ్ స్టార్క్ పక్షులు వలసలొస్తాయి. ఇక సైబీరియా నుంచి వచ్చే కొంగల మీద నాణెం కూడా ముద్రించింది భారత ప్రభుత్వం.

వలసకు సిద్ధమవుతున్నపుడు పక్షులు హైపర్‌ఫేజియా అనే స్థితిలోకి వెళతాయి. అప్పుడు శరీరంలోని హార్మోన్ల స్థాయిలు పెరిగి, ఎక్కువ కొవ్వును నిల్వ ఉంచుకునేలా శరీర బరువు అధికమవుతుంది. కొన్ని వారాల్లోనే తమ సాధారణ బరువు కన్నా రెండు రెట్ల బరువుకు చేరుకుంటాయి వలస పక్షులు.

నక్షత్రాలు, సూర్యుడు, పవనాల తీరు, నైసర్గిక స్వరూపాల్లోని మార్పులను గమనించి అదే వలస ప్రాంతానికి పక్షులు చేరుకోగలుగుతాయి. భూమి అయస్కాంత క్షేత్రం కూడా పెద్ద పాత్రే పోషిస్తుంది.

కొన్ని పక్షి జాతులు రోజుకు కేవలం 15 మైళ్ల మాత్రమే ముందుకు వెళితే, మరికొన్ని పక్షులేమో 600 మైళ్ల దూరం దాటేస్తాయి. గంటకు 15-50 మైళ్ల వేగంతో వెళతాయి.

వలస వెళ్లని పక్షుల కంటే వలస పక్షుల రెక్కలు పొడవుగా సూటిగా ఉంటాయి. ఈ ఎయిరోడైనమిక్ ఆకృతే అవి ఎక్కువగా అలసిపోకుండా ఎక్కువ దూరాలు వెళ్లే అవకాశాన్ని కల్పిస్తుంది.

సాధారణంగా 2 వేల అడుగుల ఎత్తులో ఎగిరే వలస పక్షులు పర్వతాలు, పవనాల ఉధృతిని తప్పించుకునేందుకు ఒక్కోసారి 29 వేల అడుగుల ఎత్తుకు చేరి గమ్యం పడతాయి. బార్ హెడెడ్ బాతులు హిమాలయాలను దాటేపుడు ఈ ఫీట్ చేస్తాయి.

మే రెండో ఆదివారం వలస పక్షుల దినోత్సవం సందర్భంగా



ఇక అత్యంత వేగంగా అత్యంత దూరం పయనించే విషయంలో గ్రేట్ స్నైప్‌కు పక్షులే కాదు ఏ జీవి పోటీ కాదు. గంటకు 96 కి.మీ. వేగంతో అవి 6800 కి.మీ. దూరానికి చేరుకుంటాయి.

అత్యంత ఎత్తులో ఎగిరిన పక్షిగా ఓ రప్పెల్ గ్రిఫ్ఫన్ రాబందు రికార్డుకెక్కింది. 1975లో ఓ విమానం 37 వేల అడుగుల ఎత్తులో వెళుతుండగా ఆ పక్షి ఢీకొంది. దురదృష్టవశాత్తు అది మరణించింది, కానీ అంతెత్తున కూడా పక్షులు ఎగురుతాయనే విషయం మాత్రం పరిశోధకులకు తెలిసింది.

అన్నింటి కన్నా ఎక్కువ దూరం వలసపోయే పక్షులు ఆర్కిటిక్ టెర్న్‌లు. ఏడాదికి సుమారు 80 వేల కి.మీ. దూరం ఒక వలస ప్రయాణం ఉంటుంది. అంటే వాటి జీవిత కాలం 30 ఏళ్లలో అవి చంద్రుని దగ్గరకు మూడు సార్లు వెళ్లి రావొచ్చన్నమాట.



బార్ టైల్డ్ గాడ్‌విట్ అనే పక్షి ఒక్క బ్రేక్ తీసుకోకుండా 8 రోజుల పాటు 11 వేల 200 కి.మీ. దూరాన్ని నాన్‌స్టాప్‌గా ఎగిరి చేరుకుంటాయి. అన్ని రోజులు ఆహారం కానీ విశ్రాంతి కానీ తీసుకోవంటే వాటి శక్తి, సామర్థ్యాలంటే ఏంటో తెలుస్తున్నాయి కదా.

ఎగరలేని ఈమూస్ పక్షులు కూడా వందల మైళ్ల దూరం ఆహారం కోసం వలసపోతాయి. పెంగ్విన్లు కూడా వందల మైళ్ల దూరంలోని వలస ప్రాంతాలకు ఈత కొట్టి చేరకుంటాయి.

బైకర్ నారీమణులు

మేం బురదతో మేకప్ వేసుకుంటాం, పెట్రోల్‌ను పెర్‌ఫ్యూమ్ చల్లుకుంటాం.. అంటారు బికెర్నీలు. ఇంతకీ వీళ్లెవరనా? బైకర్ గ్యాంగ్‌ల పేరెపుడైనా విన్నారా? వందల కేజీల బరువుతో భారీ మృగాల్లా కనిపించే బైక్‌ల్ని రయ్యిమనిపిస్తూ రఫ్‌గా కనిపించే రైడర్ల గుంపు తలపులోకి వచ్చిందా. వారే ఈ బికెర్నీలు. దేశంలో మొదటి మహిళా బైకర్ల గ్యాంగ్ ఇది.

మాతో పెట్టుకోకండి.. మీ కంటికి కనిపించేంత దూరం వరకు దుమ్ము తప్ప ఇంకేం చూడరంటూ వారి డేరింగ్ రైడింగ్ తీరు గురించి చిన్న హింట్ ఇస్తారు. అంత రఫ్ అండ్ టఫ్‌గా యాటిట్యూడ్ ఉంటేనే కదా బైకర్ గ్యాంగ్ అనే మాటకు న్యాయం జరుగుతుంది. ఇండియాలో బైకర్ గ్యాంగుల ఊసు ఎక్కడో అరుదుగా వినిపిస్తుంది. ఏ హాలీవుడ్ మూవీమోంగర్‌లకో వీటి తీరు కాస్తో కూస్తో తెలుస్తుంది. అలాంటిది 600 మంది మహిళా రైడర్లతో అతిపెద్ద లేడీ బైకర్ గ్యాంగ్ ఇక్కడ ఉందంటే నమ్ముతారా! 'బికెర్నీ'గా పేరు పెట్టుకున్న ఆ గ్యాంగ్ వ్రూమ్.. వ్రూమ్‌లు అన్ని నగరాల్లోను వినిపిస్తున్నాయి. అన్నిట్లోలానే వాహనాల విషయంలోను ఆడవారికి ప్రత్యేకమంటూ తేలిగ్గా, తక్కువ సంక్లిష్టతతో ఉండే బైక్‌లుంటాయి. బికెర్నీలంటే ఇవేసుకుని ప్రతి వీధిలో కనిపించే దేశీ అమ్మాయిలు కాదు హార్లీ డేవిడ్సన్, బుల్లెట్లు, రోడ్‌కింగ్‌లు నడిపే రఫ్ రేజర్లు. ఢిల్లీ, పూనే, ముంబై, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, మణిపాల్ ఇలా మొన్నామధ్య మన విశాఖలోను ఈ గ్యాంగ్ రైడర్లు హల్‌చల్ చేశారు.

ఇప్పుడంటే వందలాది మంది మెంబర్లు సాహస యాత్రలు, రేస్‌లతో దూసుకుపోతున్నారు కానీ, 2011లో కేవలం 20 మంది ఔత్సాహిక పర్యాటకుల బృందమే అది. ఊర్వశి పటోలె నేతృత్వంలో చిన్న చిన్న యాత్రలతో సరదాగా సాగిన వారి ప్రయాణం ఇప్పుడు ఒళ్లు గగుర్పొడిచే స్టంట్లు, విన్యాసాలతో రేజ్ పెంచుకుంది. వీరిలో కళాశాల విద్యార్థినులు, ఉద్యోగులే కాక గృహిణులు నలభైలు నిండిన సాహసిలు ఉన్నారు. బైకర్ల భాషలో బళ్లను బీస్ట్‌లతో పోలుస్తారు. అంటే క్రూర మృగాలన్న మాట. ముద్దు పేరుకు తగ్గట్టుగానే అవి భారీ బరువుతో, పరిమాణంతో, గుండె జారిపోయేంత పవర్‌ఫుల్‌గా ఉండే కిల్లర్ మెషీన్‌లు. కుర్రకారు రోడ్లెంట పరుగులు పెట్టించే బైక్‌ల సీసీ సామర్థ్యం యావరేజీగా 150- 280 మధ్య ఉంటుంది. కానీ బికెర్నీలు వాడే బైక్‌ల సీసీ 1000 పైనే అంటే అర్థం చేసుకోవచ్చు.. ఎలాంటి బీస్ట్‌లపై సవారీ చేస్తున్నారో. ఒక్కోసారి అవి అదుపు తప్పి రోడ్డు మీద పడిపోతే కుర్రోళ్లు కూడా లేపడానికి కష్టంగా ఉంటుందని, కానీ తాము చిన్న టెక్నిక్‌తో వాటిని నిలబెట్టేస్తామని నవ్వుతూ చెబుతారు ఈ ఫ్యూరియస్ రైడర్లు. వాటిని సునాయాసంగా మెలికలు తిప్పుతూ నడిపే బికెర్నీలు వందల మంది ఉన్నారంటే అస్సలు



నమ్మబుద్ధి కాదు. వ్రూమ్‌ల ఉరుములతో ఉరుకులతో మహిళా సాధికారతలో కొత్త దారి వేసిన వీరందరికీ హేట్సాఫ్ చెప్పొచ్చు. ఎలా అంటే స్త్రీలకు మాత్రమే అనే కాదు ఇవి స్త్రీలకు కాదు అనే మరో ట్యాగ్ కూడా చాలా విషయాల్లో ఉంది. స్పేస్ షిప్‌ల్ని నావిగేట్ చేసిన మహిళామణులున్నా ఇంకా గల్లీల్లో బైక్‌ల విషయంలో లొల్లి ఉంటూనే ఉంది. స్వేచ్ఛకు, రష్‌కు జెండర్ ఉండదని బికెర్నీలంటారు. ఓ అమ్మాయి గేర్ బైక్ నడుపుతూ కనిపిస్తే చాలు చేయి గిల్లుకుని మరీ తేరిపారా చూసే జనాలు కోకొల్లలు. అలాంటిది దేశమంతటా రైడర్లందరూ ఓ జట్టులా ఓ బైకర్ గ్యాంగ్‌ను ఏర్పాటు చేశారంటే మాటలు కాదు. అది కూడా వేల మైళ్ల సాహస యాత్రలకు బృందాలుగా చేరుకోవడమంటే సాధికారత విషయంలో కి.మీ.ల దూరం పెద్ద పెద్ద అడుగులు వేసినట్టే లెక్క. ప్రతి నెలా ఈ గ్యాంగ్ మెంబర్లంతా వారి వారి నగరాల్లో బృందాలుగా కలుసుకుని ఏదో ఒక యాత్ర చేస్తుంటారు. వీరిలో మాంచి మెకానిక్‌లు కూడా ఉన్నారు. ప్రథమ చికిత్సా కిట్లు, స్పేర్ పార్ట్‌లు ఇతర సామగ్రితో పాటు 800 మీటర్ల దూరంలోనున్న తోటి బికెర్నీని అనుసంధానం చేసే బ్లూటూత్ పరికరాలతో వారి భద్రతను వారే చూసుకుంటున్నారు. 2013లో లిమ్కా వరల్డ్ రికార్డును బద్దలుకొట్టింది బికెర్నీ బృందం. ఢిల్లీ నుంచి లడాక్‌కు ప్రపంచంలోనే ఎత్తైన రహదారిపై అతి భారీ గ్యాంగ్‌తో వెళ్లి తఢాఖా చూపించారు. రాజ్‌కోట్‌కు చెందిన ఓ 53 ఏళ్ల మహిళ కూడా బికెర్నీల్లో ఒకరు. ప్రస్తుతం పూనే బృందంలో ఎక్కువ మంది రైడర్లున్నారు. 50కి చేరిన వారు ఆ మధ్యే గోవా వరకు రాయల్ ఎన్‌ఫీల్డ్ రైడర్ మేనియా చేసొచ్చారు. అది బైకర్లకు మెక్కాలాంటిది. ✦

ఆ తల్లి కన్నీటి చుక్కలు

వ్యర్థం కావు సుమా..!

వధకే వ్యధ చెందకపోతే
రాజ్యం బండబారినట్లేగా
అందరూ మరొకరిని నడిపితే
తమకు తాము ఎలా నడుస్తారు?
మాటకు భయపడి గేట్లు వేస్తే
మాటలను సూర్య కిరణాలు
మోసుకెళ్ళవా..!
ఆ తల్లిని గేటు దగ్గరే ఆపారు
ఆమె కన్నీరు వ్యర్థం కాదు సుమా..!
ఆ వాచాలుడు దుండగుల వేపు
వాదిస్తున్నాడు
సమాజాన్ని స్తబ్ధీకృతగానే
చూడాలనుకుంటున్నాడు
మార్పును ద్వేషిస్తున్నాడు
శ్రామికులు అక్షరాలు ధరిస్తే
సోమరుల మేథోలేమి
బయటపడుతుందని భయమా..!
ఈ పోగురాయుళ్లు ఏ నాడైనా
ఉత్పత్తిలో భాగం అయ్యారా..!
రాళ్ళకు రత్నాల ఆభరణాలు
ధరింపచేసే వీళ్ళు
శ్రామికుల గుడిసెల్లో
కాగే గంజి రుచి చూశారా..!
మోసపు మాటలతో కోటలు గట్టే వీళ్ళు
కర్ర వంతెన మీద నడిచి
ఆవలి గట్టుకు చేరగలరా..!
నాగుల చవితికి
నాగుల పుట్టలో పాలు..
కార్తీకమాసంలో కుంకుమార్చన..
దేవీదేవర్ల తెప్పోత్సవాలు ఇవా..!
వీరి నిత్యకృత్యాలు...
ఇందులో ఏమి ఉత్పత్తి ఉంది?
యానాదుల యువకుడు
బాటనీలో ఫస్టు వస్తే
ఏళ్ళు కోస్తారా..?
గురువుకు కాపట్యం ఉంటే
చదువు వర్ధిల్లుతుందా..!

- డాక్టర్ కత్తి పద్మారావు
9849741695

అక్షరానికి పునాది సమాజమే కదా..!
శాస్త్రానికి పునాది శ్రమజీవనమే కదా..!
ఆహారోత్పత్తి లేనిదే
మేథో సంపద ఎలా సృష్టి అవుతుంది?
అంబేడ్కర్ పాదాల వద్ద తలవంచి
అబద్ధాన్ని వచించటం మానవ ధర్మమా..!
మనుధర్మమా..!
మనిషిలో దాగున్న జ్ఞానాన్ని చంపడం
శిరచ్ఛేధం కంటే గొప్ప నేరం కాదా..!
మాట్లాడటం అంటే భజన చేయడమా..!
ప్రశ్నించడం కాదా..!
విశ్లేషించడం కాదా..!
గవేశించడం కాదా..!
సత్యవాక్కుకు భయపడి
చార్వాకులను వురి తీయలేదా..!
జాబాలిని వెంటాడ లేదా..!
వేమన్నను వివస్త్రుణ్ణి చేయలేదా..!
బ్రహ్మంగారిని సజీవ సమాధి చేయలేదా..!
అయినా వారి మాటలు ఆకాశ పక్షుల్లా
ఎగరలేదా..!
ఆకాశ నక్షత్రాల్లా వెలుగొందలేదా..!
అంబేడ్కర్ అక్షరాలను
ముంబాయి నడిబొడ్డులో తగులబెట్టిన వీరే
ఆయన పేరును పదే పదే
పలకడంలో మోసం లేదా..!
మీరు ఎవరికి భయపడుతున్నారో
వారు శక్తివంతులు సుమా..!
తరతరాలుగా మిమ్మల్ని
ఎదిరించి నిలిచినవారు
ప్రత్యామ్నాయ సమాజ నిర్మాతలు
మహాత్మాపూలే
మీ దేవుళ్ళ అవతారాలన్నీ హంతక
పాత్రలని చెప్పలేదా..!
హింసతో మీరు విజయం సాధించలేరు
కరుణ, ప్రేమ, ప్రజ్ఞలే విజయ సూత్రాలు
ఆ తల్లి కన్నీటి చుక్కలు వ్యర్థం కావు
సుమా..!
ఇది చారిత్రక సత్యం..

కథ

ఇప్పుడు కూడా రావా అమ్మా!

- వనజ తాతినేని
9985981666

"అస్మా నీతో మాట్లాడిందా?"

ఊ...

"ఏమందీ?" ఆత్రుత నాలో

"ఇప్పుడు కూడా రావా అమ్మా? అని అంది.. మాట్లాడకుండా పెట్టి పడేసా!" చెప్పింది విజయ.

"మళ్ళీ చెప్పు... అమ్మా అని పిలిచిందా నిన్ను" ఎక్కడో ఆశ.. సందర్భం ఏదైనా ఓ బిడ్డ తన తల్లిని పిలవడం నా దృష్టిలో అద్భుతం.

విజయ గుర్తుతెచ్చుకొంటున్నట్లుగా ఓ క్షణమాగి " ఇప్పుడు కూడా రావా అమ్మా!?" అంది

వింటున్న నేను విచలితమైపోయాను. సమాధానం చెప్పకుండా ఫోన్ కట్ చేసుకున్న తల్లి గుండె బండరాయేమీ కాదు మనసున్న మనిషే పరిస్థితులే అమెనలా బండరాయిలా మార్చేశాయి.

అవతల విజయ భోజనం చేస్తూనే నాతో మాట్లాడుతుంది. అలాంటి పరిస్థితిలో కూడా అంత నిశ్చలంగా ఉందంటే,మామూలుగానే తిండి తింటూ మాట్లాడుతుందంటే... నేను కాకుండా మరెవరైనా ఫోన్‌లో మాట్లాడుతూ ఉన్నట్లయితే అసలీమె ఆడపుట్టుక ఎలా పుట్టింది? అని తిట్టుకోవడం అసహ్యించుకోవడమూ ఖాయం.

ఆ సంభాషణ వినడానికి ముందు నేనో గంట వెనక్కి వెళితే.. ఏం జరిగిందంటే..

ఇంట్లో పనై పోయాక కాస్త విశ్రాంతిగా ఆన్‌లైన్‌లోకి వెళ్ళి నోటిఫికేషన్స్ చూసుకుంటున్నాన్నేను. విజయ లైన్‌లోకి వచ్చింది.

క్షేమ సమాచారాలు పూర్తయ్యాక..చెప్పమ్మా! ఏమిటీ విషయాలు అనడిగాను. నీతో మాట్లాడదామనే కాల్ చేశాను. మళ్ళీ ఇలాంటి అవకాశం నెల రోజులకి గాని రాదు "ముట్టుపండగ మూలంగా బయట కూర్చున్నా " అందుకే తీరు బడిగా ఉన్నా.... కాస్తంత స్వేచ్ఛ, తీరుబడి లభించినందుకు ఆనందం ఆ గొంతులో..

"చెప్పు..ఏమిటీ సంగతులు..?"

"నిన్న మధ్యాహ్నం నేను, వాసుగారు కలిసి భోజనం చేస్తున్నాం. రజియా ఫోన్ చేసింది. నేను తీయలేదు.

ఫోన్ అన్నిసార్లు వస్తుంటే తీయవేంటి అనడిగారు వాసు. తీయాల్సిన అవసరం లేదులెండీ, తీసి ఇంటరెస్ట్ కూడా లేదు అన్నాను." ఏంటీ మీ ఆయన ఫోన్ చేస్తున్నాడా" అని అడిగాడు. నేను మాట్లాడకుండా ఉండిపోయాను అంది విజయ.

"అదేంటి.. మీ ఆయన అంటుంటే ఎలా ఊరుకున్నావ్! మీరు నా ఎదురుగానే ఉన్నారు కదా అని అనలేదా?

అలా మౌనంగా ఎందుకున్నావ్? నాలో కోపం కట్టలు తెగుతుంది.

"నీకున్న ఆవేశం,కోపంలో వందో వంతైనా లేవు నాకు. నిత్యం మనసుకి ఎన్నో గాయాలవుతూనే ఉంటాయి. ఇదో గాయం అనుకుని ఊరుకున్నాను."

మళ్ళీ బాధ విజయ గొంతులో.

"రజియా మళ్ళీ ఎందుకు కాల్ చేసింది. అసలా పాత నెంబర్ మార్చమంటే వినవు. ఆ నెంబర్ లేకపోతే వాళుళ నీ వెంటపడటాలు ఉండవుగా? కోపంగా అరిచాను నేను.

"అసలు సంగతి విను.. ఆ అమ్మాయి కాల్ నేను తీయలేదు కదా! గుంటూరు పోలీస్ స్టేషన్ నుండి కాల్ వచ్చింది అంది విజయ. ఆ మాట వినగానే అస్మాకి ఏం జరగలేదు కదా! నిత్యం ఆడపిల్లలపై ఏవోవో ఘటనలు జరుగుతున్నాయనలే... భయం వేసింది ఆ క్షణంలో.. తర్వాత విజయ ఏం చెపుందోనని వినడానికి చెవులు రిక్కించాను.

"సి.ఐ.ని మీకొక ఇన్ఫర్మేషన్ చెప్పాలని కాల్ చేసాను. మీ భర్త జానీ బాషా, ఈ రోజు మధ్యాహ్నం చనిపోయాడు. శవాన్ని మార్చురీలో ఉంచారు. యాక్సిడెంట్ కేస్ కదా! రేపు పోస్ట్‌మార్టం తర్వాత బాడీని అప్పగిస్తాము.విషయం మీకు చెపుదామని చేసాను. మీ వాళ్ళు ఫోన్ చేస్తుంటే మీరు లిఫ్ట్ చేయడం లేదంట అని చెప్పాడు"

"నువ్వేమన్నావ్?" నా అసహనమైన ప్రశ్న.

"అతనితో నాకేమీ సంబంధం లేదండి. మాకు విడాకులు కూడా అయిపోయాయి. నేను అక్కడికి రాను, నా కోసం ఎదురు చూడవద్దని చెప్పండి" అని చెప్పాను. మళ్ళీ కాసేపాగిన తర్వాత ఇంకో కానిస్టేబుల్ ఫోన్ చేసి ఇదే విషయం చెప్పాడు. అతను మాట్లాడాక రజియా మాట్లాడింది."వదినా ఆఖరిసారి చూసుకుంటావని చెపుతున్నాను" అంది.

"నేను రాను, రావాల్సిన అవసరం లేదు, నా కోసం ఎదురు చూడకుండా మీ పనులు మీరు చేసేసుకోండి.... అన్నాను.

" అదేంటి వదినా అలా అంటావు? పెద్దవాళ్ళు చేసిన పెళ్ళి కూడా కాదు. ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు, గొడవలు పడ్డారు, విడిగా ఉంటున్నారు. విడిగా ఉంటున్నంత మాత్రాన నీభర్త కాకుండా పోతాడా? కడసారి చూపు, వచ్చి చూసుకుని వెళతావని చెపుతున్నా" అంది. ఫోన్ పెట్టేసాను. వాసుగారు రాత్రి ఇంటికి వచ్చాక ఈ విషయం చెప్పాను. ఆయనేమీ మాట్లాడలేదు. "మీరేమి భయపడకండి నేను వెళతానేమోనని నాకస్సలు సంబంధంలేని విషయాలవి అనికూడా చెప్పాను" అంది విజయ. '

"మనిషి ఎలాంటి వాడైనా మరణం బాధిస్తుంది కదా! నువ్వెళ్ళవని నేనూ కచ్చితంగా చెప్పగలను. ఎలా జరిగిందట యాక్సిడెంట్! తాగి వెళుతూ తనే దేన్నో గుద్దేసి ఉంటాడు. అంతేనా! " అడిగాను. విజయ మాజీ మొగుడు ఇప్పుడు చనిపోయిన జానీ బాషా పై నాకున్నది అలాంటి అభిప్రాయమే! కాదు అతనేమిటో తెలిసిన వాళ్ళందరి దృష్టిలో కూడా అతనంతే!

విజయ వివరంగా చెపుతుంది" ఆటో వాడు కొట్టేసాడంట. రెండు రోజులుగా హాస్పిటల్‌లో ట్రీట్మెంట్ జరుగుతూనే ఉందట. మూడో రోజు చనిపోయాడంట. ఈ రోజు ఉదయం కూడా రజియా కాల్ చేసింది. వదినా! మేము మా సంప్రదాయాలవీ పాటించమని అడుగుతామని భయపడొద్దు ఊరికే వచ్చి చూసి వెళ్ళిపో...అంది

"తోడుగా రావడానికి మా నాన్నకూడా లేరు. చనిపోయారు. నేను రానులే, మీరు కానిచ్చేయండి".అన్నాను.

"ఇదిగో నీ కూతురు మాట్లాడుతుందట... అంది రజియా..

నా కుతురు ఎందుకవుతుంది? నా కూతురైతే నా దగ్గరే ఉండేది. నేను అడగగానే మీరే పంపించేసి ఉండేవాళ్ళు. అలాగే నేను అమ్మనని అస్మా అనుకుంటే అది నా వెంట కొన్నేళ్ళ క్రితమే వచ్చేసేది. అలా జరగలేదు కదా! చిన్నప్పటి నుండి నువ్వే పెంచుకుంటున్నావ్ కనుక అది ఎప్పటికి నీ కూతురే! అని ఫోన్ పెట్టేసాను.

విజయ పై జాలేసింది." అప్పుడైనా చెప్పకపోయావా తల్లీ...నీకు మళ్ళీ పెళ్ళైంది అని. మీ ఊరికి ఆ ఊరికి మధ్య పది పదిహేను కిలోమీటర్ల దూరం కూడా లేదు. వాళ్ళకీ విషయం తెలియదంటావా! అడిగాను అనుమానంగా.

"తెలియదమ్మా! పిల్లని పంపకపోతే మా వాళ్ళు పెళ్ళి చేస్తానని అంటున్నారని చెప్పానే కనీ.... పెళ్ళి చేసుకుంటానని చెప్పలేదు. వదిన అలాగే అంటూ ఉంటుందిలే అన్నట్టు తేలిగ్గా తీసుకుంటుంది. రజియా. నేను అస్మాతో మాట్లాడి రెండేళ్ళు అవుతుంది.. వాళ్ళు కాలే చేయలేదు, నేను చేయలేదు. అలా జరిగిపోయింది." మాములుగా ఉండటానికి ప్రయత్నం చేస్తూ అంది విజయ.

"బాధేస్తుందమ్మా అస్మాని రమ్మని రజియానేమో పిల్లని పంపమని మనం వెళ్ళి ఎంతగా బతిమాలాం. ఆ పిల్లొచ్చి నీ దగ్గర వుంటే నీకీ మరో పెళ్ళి సంసారలంపటం ఏవో ఉండేవి కాదు. ఆ పిల్లని పెట్టుకుని చక్కగా ఉద్యోగం చేసుకుంటూ బతికేదానివి. పిల్లకి భవిష్యత్ లభించేది. ఇదంతా తలచుకుంటే దిగులేస్తుంది" అన్నాను.

" మీ నాన్నని వద్దంటే నన్ను కూడా వద్దనుకో అని నిక్కచ్చిగా చెప్పిన పిల్లని ఎలా తీసుకురాగలం? తీసుకొచ్చినా ఆ పిల్లని బలవంతంగా ఉంచగలమా! తండ్రి గురించి ఆ పిల్లకి తెలియని కోణాలని చెప్పి అర్థం చేసుకుంటుందని ఆశించగలమా? ఆచరించే మతం, ఆహారపు అలవాట్లు, నా పట్ల లేని ప్రేమ ఇన్నింటి మధ్య ఆ పిల్లని పెంచడం కూడా కష్టమే! పోనీ.... పోతే పోనీ అని వదిలేసానందుకే" కూతురు పట్ల ప్రేమ, తన నిస్సహాయత విజయ గొంతులో తెలుస్తుంది నాకు.

" బాధపడకు..అలా జరగడంలో నీ తప్పేమీ లేదని అందరికి తెలుసు" ఫోన్‌లోనే ఓదార్చాలని చూశాను.

"ఏం చేశాం..భగవంతుడు నారాత దాని రాత అలా రాసిపెట్టాడు. నేనిక్కడ ఇలా అదక్కడ అలా! అదే మనుషులు అదే పరిసరాలు, ఆ మురికి కూపంలోనే కూరుకుపోతుంది." ఎంతో బాధని, ఆవేదనని గొంతులో అణుచుకుంటూ మామూలుగా చెప్పాననుకునేటట్లు చెపుతుంది. తన మాటలని కొనసాగిస్తూ " అదే రోజు మళ్ళీ రజియా ఫోన్ చేసింది.. నేను తీయకూడదనుకున్నాను. అక్కడే ఉన్న మా మేనల్లుడు తీసాడు. అస్మా మాట్లాడతానందని తెచ్చి చెవి దగ్గర పెట్టాడు.."ఇప్పుడు కూడా రావా అమ్మా! అంది. ఏమీ మాట్లాడకుండా ఫోన్ పెట్టేసాను" అంది విజయ.

వింటున్న నాకు గుండెలో కలుక్కుమంది. వేయి ముక్కలై విరిగిపోయిన మనసైనా ఆ మాట వినగానే బిడ్డ దగ్గరికి పరుగులు తీయాలి. మీ నాన్న

కథలకు ఆహ్వానం

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం స్నేహ కథలకు ఆహ్వానం పలుకుతోంది. మంచి కథలను ఎంపిక చేసి ప్రచురిస్తాం. కథ సమకాలీన పరిణామాలు, పరిస్థితుల నేపథ్యంగా వుండాలి. ప్రపంచీకరణ నేపథ్యంలో వివిధ రంగాల్లో చోటు చేసుకున్న చేసుకుంటున్న వివరిణామాలను కథాంశంగా తీసుకోవచ్చు. ప్రగతిశీల చైతన్యాన్ని, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించే కథలకు ప్రాధాన్యత. మూఢనమ్మకాలు పెంచేవిగా, ఏ సామాజిక తరగతిని ప్రత్యేకంగా నొప్పించేదిగా వుండకూడదు. మాండలికాలు ఉపయోగించినా కథన శైలి అందరికీ బోధ పడేలా వుండాలి. నవ్యత, వైవిధ్యం కలిగిన కథలకు ప్రత్యేక ఆహ్వానం.

నిబంధనలు

కథ నిడివి ప్రింటులో మూడు ఎ4 కాగితాల్లో వుండాలి. చేతిరాతలో అయితే 8 నుంచి 10 కాగితాల్లో వుండాలి. ప్రింటయినా, చేతిరాతైనా కాగితానికి ఒకవైపు మాత్రమే వుండేలా... జిరాక్స్ ప్రతిని పంపాలి. కథలను తిప్పి పంపడం వుండదు. పేరు, పూర్తి చిరునామా, ఫోన్ నెంబరు తప్పక రాయాలి. మా చిరునామా: స్నేహ, ప్రజాశక్తి దినపత్రిక, హౌస్ నెం. 27-30-4, ఆకుల వారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ-2.

మెయిల్ అడ్రస్:

snehaweekly.praja@gmail.com

-ఎడిటర్

చనిపోయినా నేనున్నాను కదమ్మా అని హృదయానికి హత్తుకుని ఓదార్చాలి. కానీ విజయ వెళ్ళలేని పరిస్థితులు. కంటి వెంట చుక్క రాలని అంతర్‌దుఃఖాలు ఉంటాయి. బహుశా విజయ కూడా ఈ క్షణంలో అలా దుఃఖపడుతూనే ఉండి ఉంటుందనిపిస్తుంది నాకు.

" జీవితంలో మనకి సంబంధించినవి,మనకి సంబంధంలేనివీ ఏవేవో జరిగిపోతూనే ఉంటాయి. ఒక చట్రం నుండి మరొక చట్రంలోకి మనం మారిపోతుంటాం కానీ తెంచుకోలేని బంధాలు వెంటాడుతూనే ఉంటాయి. అల్లుకుందామనుకున్న బంధాలు మొగ్గలోనే చిదిమి వేయబడతాయి. వద్దనుకున్నవి కాళ్ళకి పాముల్లా చుట్టుకుంటాయి, జీవితమింతే!... ఇంకా ఏదో చెబుతూనే ఉంది విజయ. నాకు వినాలనింపించలేదు. "కొంచెం ఉండమ్మా ఏదో పని బడింది మళ్ళీ మాట్లాడుకుందాం "అని ఫోన్ కట్ చేసేసాను.

ఏమిటీ విజయ ఇలా చేస్తుంది? ఆ పిల్ల అడిగిన తీరు ఎంత బాధగా ఉంది. ఏ రక్త సంబంధంలేని నాకే ఇలా ఉంటే విజయ తన మనసుని ఎలా ఉగ్గబట్టుకోగలుగుతుంది. ఈమె అసలు తల్లేనా..? మొన్నటికి మొన్న నాలుగో నెల వచ్చాక అబార్షన్ చేయించుకుని పనిలోపనిగా ట్యూబెక్టమీ కూడా చేయించేసుకుంది. అబార్షన్ వద్దులేమ్మా! ఈ ఒక్కరిని కనిపెంచుకో! నీ జీవితానికి ఒక అర్థం ఉంటుంది. ఆధారం ఉంటుంది. అని చెప్పినా ఈ విజయ వినలేదు.

"కొడుకులకి పెళ్ళి చేసి తాత అవ్వాల్సిన వయస్సులో పిల్లలేమిటని జనం నవ్వుతారు. ఎంత ఖర్చైనా పర్వాలేదు అబార్షన్ చేయించుకోమన్నారు వాసు గారు. మా అత్తగారు కూడా ఆయనకి వంతపాడింది. ఏదో పెళ్ళి చేసుకున్నానన్న మాటే కానీ నాక్కూడా పిల్లలని కనాలి, పెంచాలని ఆసక్తి లేదులేమ్మా! కొన్ని జీవితాలకింతే అని సరిపెట్టుకోవడమే!' అని

వేదాంతం ఒలకబోస్తే ఆమెని ద్వితీయ వివాహం చేసుకున్న వాసుపై నాకు చెప్పలేనంత కోపం వచ్చింది. అసలు కొడుకులకి పెళ్ళి చేసే వయసులో భార్య చనిపోయిన ఏడు నెలలకే అతను మళ్ళీ పెళ్ళెందుకు చేసుకున్నట్లో! విజయ చేస్తున్న ఉద్యోగాన్ని అంత అవసరం లేదంటూ మానిపించేశారు.. గర్భం ధరించి కడుపున ఒక కాయ కాస్తుందనుకుంటే పిందెలోనే తుంచేశారు. వాళ్ళిదరికీ పదిహేనేళ్ళకి పైగా వయసు తేడా! క్యాన్సర్‌తో చనిపోతున్న తండ్రి ఆఖరి కోరిక ప్రకారం విజయ ఆ పెళ్ళికి తలవంచింది కానీ ఈ రెండో మొగుడి ప్రవర్తనతో ఎంత నరకం అనుభవిస్తుందో! "మొదటి పెళ్ళి బావుందా! రెండోది బావుందా? అనే వంకర ప్రశ్నలెదుర్కుంటూ జీవితంలో గోల్డెన్ డేస్ అంటే గతించిన భార్యతో గడిపిన ముప్పై ఏళ్ళ జీవితమే అని చెప్పుకుంటూ అడుగడుగుకి మొదటి భార్య జ్ఞాపకాల మధ్య తనతో సరసాలాడే అతన్ని భరిస్తూ ఇంటికొచ్చే చుట్టపక్కాలని ఆదరిస్తూ అత్తగారి ఆజ్ఞలకి లోబడి ఇంటి పనులు చేస్తూ ప్రాణ స్నేహితురాలైన నాతో కూడా మాట్లాడే తీరిక లేకుండా బతుకుతుంది. ఈ ముదనష్టపు రెండో పెళ్ళై ఏడు నెలలు కూడా పూర్తీ కాలేదు. విజయ నాన్న బలవంతం లేకుంటే ఆమె ఈ పెళ్ళి చేసుకునేది కాదు. ఈ జానీ బాషా ఒక ఏడు నెలలు ముందు చచ్చి ఉంటే ఎంత బాగుండేది అస్మా తండ్రి ఊసెత్తకుండా తల్లి దగ్గరికి వచ్చేసి ఉండేది కదా" అని మనసులో తిట్టుకున్నాను.

కచ్చితంగా నాక్కూడా తెలుసు. తండ్రి ఆఖరికోరిక నెరవేర్చే క్రమంలో విజయకి జరిగిన రెండో పెళ్ళి ఆమెని ఓ కాస్ట్లీ పనిమనిషి చేసింది. ఇంకో తండ్రి మరణం వల్ల ఒకపిల్ల "అస్మా" అనాధగా మారి ఎవరి దయాదాక్షిణ్యాల మీదో పెరుగుతూ మనసులో తల్లి పట్ల మరింత ఏహ్య భావాన్ని పెంచుకుంటుంది. తల్లి బిడ్డలా మధ్య విధి ఆడిన వింత నాటకమిది. నా స్నేహితురాలు విజయ తల్లి మనసు "ఇప్పుడు కూడా రావా అమ్మా?! అనే ప్రశ్నని నిమిషానికొకసారి గుర్తు చేసుకుంటూ హృదయం తల్లడిల్లిపోతూ కూడా పైకి రాయిలా బతుకుతుంటుంది. నాకేమో విజయని తలచుకుంటే కన్నీరు ఉబుకుతుంది.

✦

అతనొక్కడే.....!



చైనాలోని గాన్సు ప్రాంతంలో జువెన్‌షాన్‌షి ఓ కుగ్రామం. దాదాపు 20 కుటుంబాలున్న ఆ గ్రామంలో దశాబ్దాల క్రితం కరువు ఛాయలు అలుముకున్నాయి. గ్రామస్తులందరూ వేరే ప్రాంతాలకు తరలి వెళ్ళిపోయారు. 2006 నాటికి ఆ గ్రామం మొత్తం ఖాళీగా మారింది. కానీ లియు కుటుంబం మాత్రం మిగిలిపోయింది. అప్పటికే అనారోగ్యంతో తల్లి మంచాన పడడంతో లియు షెన్జియ తన తమ్ముడుతో కలిసి గ్రామంలోనే ఉండిపోయాడు. కొంత కాలానికి వాళ్లిద్దరు కూడా చనిపోయారు. అయినా గ్రామాన్ని విడిచి పెట్టలేక లియు షెన్జియ ఒక్కడే ఒంటరిగా ఆ గ్రామంలో జీవిస్తున్నాడు. కుటుంబాన్ని కోల్పోయిన లియు షెన్జియ కొన్ని రోజులపాటు తీవ్ర ఒంటరితనాన్ని అనుభవించాడు.

కరువు పరిస్థితులు గ్రామాన్నంతా ఖాళీ చేయిస్తే ఒక్కడు మాత్రం అదే ఊరు పట్టుకు బతికేస్తున్నాడు. కన్నతల్లిలాంటి సొంతూరనే అభిమానమో, చిన్ననాటి నుంచి తెంచుకోలేని జ్ఞాపకాల సంకెళ్లో తెలీదు గానీ చైనాలోని జువెన్‌షాన్‌షి గ్రామంలో లియు షెన్జియ ఒంటరిగా పదేళ్ల నుంచి ఒక్కడే ఊర్లో గడిపేస్తున్నాడు. ఒంటరిగా ఉండటమంటే ఎంతో విసుగ్గా, భయంగా అనిపిస్తుంటుంది. అలాంటిది ఒంటరిగా పదేళ్లు జీవించడమంటే సాధారణ విషయం కాదు.

రాత్రి వేళల్లో అడవి కుక్కల అరుపులకి భయపడి నిద్రపోవడం కష్టమైంది. తర్వాత కొన్ని గొర్రెలను పెంచడంతో అవే తనకి ఆసరాగా నిలిచాయి. వాటి పెంపకంలో కాలం గడుపుతూ ఒంటరి జీవితానికి అలవాటు పడిపోయాడు. ఎవరి తోడూ లేకపోయినా గ్రామంలో ఉన్న ఇళ్లలో తనకి నచ్చిన చోట నిద్రిస్తూ స్వేచ్ఛా జీవితానికి అలవాటుపడ్డాడు. నిత్యావసర వస్తువులు, మంచినీళ్లు తెచ్చుకోడానికి మాత్రం మైళ్ల దూరం వెళ్లాల్సి వస్తోంది. సెల్‌ఫోన్ కవరేజ్ లేకపోవడంతో బయటి ప్రపంచం గురించి ఎలాంటి సమాచారం తెలిసేది కాదు. తొలి రోజుల్లో ఇలాంటి కొన్ని కష్టాలు ఎదుర్కొన్నా దగ్గరలోని అటవీ సంరక్షణా కేంద్రంలో ఉద్యోగం లభించడంతో కొంత ఉపశమనం లభించిందతనికి. సుమారు రూ.6400ల నెలజీతంతో రోజులు గడుస్తున్నా ఒంటరితనం మాత్రం తనని తీవ్ర ఆవేదనకి గురిచేస్తోంది.

✦

బొప్పాయ లస్సీ

కావాల్సిన పదార్థాలు

పెరుగు- 1 కప్పు
బొప్పాయి ముక్కలు - 1 కప్పు
తేనె- 2 టీ స్పూన్లు
యాలకుల పొడి - 1 టేబుల్ స్పూను

తయారు చేసే విధానం

ముందుగా బొప్పాయి పండుపై చెక్కుతీసి చిన్న ముక్కలుగా తరగాలి. తర్వాత మిక్సీ జార్‌లో పంచదార, బొప్పాయి ముక్కలు వేసి మెత్తగా బ్లెండ్ చేయాలి. ఈ మిశ్రమంలో యాలకుల పొడి, తేనె వేసి బ్లెండ్ చేయాలి. బొప్పాయి ముక్కలు గుజ్జులా మారాక అందులో పెరుగు వేసి మరోసారి బ్లెండ్ చేయాలి. తర్వాత సర్వింగ్ గ్లాసుల్లో బొప్పాయి లస్సీని పోసి యాలకుల పొడితో గార్నిష్ చేసి అతిథులకు అందించండి.



మ్యాంగో లస్సీ

కావాల్సిన పదార్థాలు

పెరుగు - 1 కప్పు
మామిడి గుజ్జు - 3/4 కప్పు
పంచదార - 2 టేబుల్ స్పూన్లు
యాలకుల పొడి - 1 టేబుల్ స్పూను
ఐస్ ముక్కలు -4

తయారు చేసే విధానం

ముందుగా పంచదార, యాలకులను పొడి చేసుకోవాలి. తర్వాత మిక్సీ జార్‌లో పెరుగు, పంచదార, యాలకుల పొడి వేసి బ్లెండ్ చేయాలి. ఇందులో మామిడి గుజ్జు, ఐస్ ముక్కలు కూడా వేసి మరోసారి బ్లెండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని ఒక కంటెయినర్‌లో పోసి బాగా కలపాలి. సర్వింగ్ గ్లాసుల్లో చల్లని మామిడి లస్సీని పోసి మీ పిల్లలకందించండి.



కర్డ్ లస్సీ

కావాల్సిన పదార్థాలు

పెరుగు - 1 1/2 కప్పు
యాలకులు- 2
పంచదార - 3 టేబుల్ స్పూన్లు
నిమ్మ రసం - 1 టేబుల్ స్పూన్

తయారు చేసే విధానం

ముందుగా పంచదార, యాలకులను పొడి చేసుకోవాలి. తర్వాత మిక్సీ జార్‌లో పెరుగు, పంచదార పొడి వేసి బ్లెండ్ చేయాలి. ఇందులో యాలకుల పొడి వేసి స్పూన్‌తో కలిపి కొద్దిసేపటి తర్వాత ఐస్ ముక్కలు, నిమ్మ రసం కూడా వేసి మరోసారి బ్లెండ్ చేయాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ఒక కంటెయినర్‌లోకి తీసుకుని గంటసేపు ఫ్రిజ్‌లో ఉంచాలి. తర్వాత సర్వింగ్ గ్లాసుల్లో చల్లని లస్సీ పోసి ఇంటికొచ్చిన అతిథులకు అందించండి.

ఆకుతో బొమ్మ

పిల్లలూ మీకు కుందేలంటే ఎంతో ఇష్టం కదా! అందుకే మీ ఇంటి ముందు రాలిపడే ఎండు, పచ్చి ఆకులతో కుందేలు బొమ్మ ఎలా చేయొచ్చో ఇక్కడిచ్చాం. మీరూ ప్రయత్నించండి.



ఎక్కడో గుర్తించండి?

ఈ చిత్రంలో శాక్సాఫోన్ వాయిస్తున్న ఓ వ్యక్తితోపాటు ఒక అమ్మాయి, పక్షి బొమ్మలు దాగున్నాయి. అవెక్కడున్నాయో గుర్తించి రౌండ్ చేయండే!

దారి కనిపెట్టండి?



బుజ్జి స్టార్

హాయ్ ఫ్రెండ్స్! నేనో స్టార్‌ని. ఇది నా చిన్ననాటి ఫోటో. ఇంతకీ నేనెవరో గుర్తించండి?

ఔషిల్మ:ఐ

ఎన్నున్నాయి?

చింటు, బంటి స్కేటింగ్‌కి వెళ్లారు. వీళ్ళతోపాటు పెంపుడు కుక్క టామీ కూడా పరుగెడుతోంది. అయితే వీళ్లు పరిగెడుతున్న ఈ గార్డెన్‌లో జంతువులతో పాటు కొన్ని వస్తువులూ దాగున్నాయి. అవెక్కడున్నాయో కనిపెట్టి సున్నా చుట్టేయండి.

పదాలు పూరించండి

ఇక్కడ ఏడు బొమ్మలున్నాయి. వాటి ఇంగ్లిష్ పేర్లలో ఒకటి రెండు అక్షరాలు మిస్సయ్యాయి. ఆ అక్షరాలని కలిపేస్తే పదం పూర్తవుతుంది. బొమ్మల ఆధారంగా మిస్సయిన అక్షరాలను నింపేయండే!


_ o w


_ o w e l

_ r _ e


_ o g

s n o _


_ y e

p e _

జ: cow, towel, tree, dog, snow, eye, pee

పొడగర్లలో కెల్లా పొడగరి

ప్రపంచంలో పొడుగైన వాటి పేర్లు చెప్పమంటే మనకు ముందు గుర్తొచ్చేది. జిరాఫీ. తర్వాత ఈఫిల్ టవర్. మరి మనుషుల్లో ఎంతో మంది పొడగర్లు ఉంటారు. మనదేశంలోనూ అత్యంత పొడగరి ఒకరున్నారు. ఇంతకి తనెవరో తెలుసా? ఓ స్కూల్ విద్యార్థి. మహారాష్ట్రలోని షోలాపూర్‌కి చెందిన 14 ఏళ్ల యశ్వంత్ రౌత్ ఇప్పటికే 6 అడుగుల ఏడంగుళాలున్నాడు. అందుకే సెలెబ్రెటీ అయిపోయాడు. షోలాపూర్ పరిసర ప్రాంతాల్లో అందరి కంటే తనే ఎత్తైన వ్యక్తి అవ్వడంతో చాలామంది తన ఆటోగ్రాఫ్ కోసం, తనతో కలిసి ఫొటో దిగేందుకు ఇంటికి క్యూ కట్టేవాళ్లు ఎక్కువయ్యారు. యశ్వంత్‌కి బాస్కెట్‌బాల్ ఆటంటే ఎంతో ఇష్టం. ఆ ఆటకు కూడా కావాల్సింది ఎత్తే. భారతదేశం తరపున ఆడే ఓ పట్టున్న క్రీడాకారుడవ్వాలనేది అతడి కల. స్కూల్లో సహవిద్యార్థులతో వాలీబాల్ ఆడేప్పుడు పిల్లలందరూ గోల్ కోసం పైకెగిరుతుంటే యశ్వంత్ మాత్రం ఒంటి చేత్తో గోల్ చేసేస్తున్నాడు. అధిక ఎత్తువల్ల యశ్వంత్‌కి మాత్రం కొన్ని తిప్పలు తప్పట్లేదు. తన తరగతి గదిలోకి, కార్‌లో ఎక్కేప్పుడు మరింతగా తలవంచాల్సొస్తోంది. అంతేకాదు తను ధరించే దుస్తులు, తను కూర్చునే సోఫా, స్కూల్ బెంచీలు అన్నీ తనకి చిన్నవైపోయాయి. భవిష్యత్తులో యశ్వంత్ 8 అడుగుల వరకు ఎత్తు ఎదుగుతాడని అతన్ని పరీక్షించిన డాక్టర్లు చెబుతున్నారు. మరింత ఎత్తు పెరగడం వల్ల యశ్వంత్‌కి కొన్ని తిప్పలున్నా తను మాత్రం గిన్నీస్ రికార్డ్‌లో చోటు సంపాదిస్తానంటున్నాడు. అది అందాలంటే 8 అడుగుల 2.8 అంగుళాల ఎత్తుతో ప్రపంచ రికార్డుకెక్కిన సుల్తాన్ కోసెన్ రికార్డును తిరగరాయాల్సి ఉంది.

పదవికాసం – 14

కూర్పు: టి.డి. ప్రసాద్

1	2		✿	3		✿	4		5
6		✿	7		✿	8		✿	
	✿	9		✿	10		✿	11	
✿	12		✿	13		✿	14		✿
15		✿	16		✿	17		✿	18
	✿	19		✿	20		✿	21	✿
✿	22		✿	23		✿	24		25
26		✿	27		✿	28	✿	29	
30		31	✿	32		✿	33		
✿	34				✿	35	✿	36	

ఆధారాలు

నిలువు

1. ఉరవడి అనేది చివరి వరకు ఉండదు (3)
2. పైకి చదువు (2)
3. దుమ్ము (2)
4. పూర్ణం లోపించిన పత్రం (2)
5. తెల్లని జలపుష్పం (3)
7. గానం, గీతం (2)
8. ఆంగ్ల వానరం (2)
9. ముప్పై ఆరులో మూడు పదులు తొలగించండి (2)
10. అక్క భర్త (2)
11. రక్తం పీల్చే మంచం జీవి (2)
12. నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (2)
13. చోటు, స్థలం (2)
14. తండ్రి (2)
15. రాయలసీమలో రాయలు లేదు (2)
16. తామ్రం (2)
17. రాగం -- పల్లవి (2)
19. అమెరికాలో ఉన్న ఓ తెలుగు అసోసియేషన్ పేరు (2)
20. పూలదండలో దాగి ఉండేది (2)
22. నాన్నను మరో రకంగా రమ్మని పిలవండి (4)
23. వారసత్వంగా వచ్చిన వాడు (4)
25. ప్రథమా విభక్తి (4)
26. తోటమాలికి తోట లేదు (2)
29. పంటలు పండనపుడు ఏర్పడేది (3)
31. పగ (2)

అడ్డం

1. కోర్కెల సాధనకు చేసే ఆందోళన (3)
3. పొగ (2)
4. పత్రిక స్వాతంత్ర్యంలో స్వాతంత్ర్యం పోతే (3)
6. సూర్యుడు (2)
7. కలంలో సిరాపోసి రాసేది (2)
8. మంత్రసానుల దినోత్సవం చివర్లో లేదు (2)
9. ఆటలు ఏకవచనం (2)
10. అప్పు, బకాయి (2)
11. తొమ్మిది, కొత్త (2)
12. -- పోసిన వాడు నీరు పోయక పోతాడా (2)
13. గంజి, అంబలి (2)
14. మ్యావ్.. మ్యావ్ అనేది (2)
15. బుడ్డి, బాటిల్ (2)
16. మార్నింగ్ రాగాలో ఉదయం లేదు (2)
17. మనుమడు ఎవరికి వారసుడు? (2)
18. కొమ్మరెమ్మల్లో మూడోది (1)
19. తాగివాగితే చివరి వరకు ఉండనివ్వరు (2)
20. అడిగిన వారికి ఉచితంగా చేసేది (2)
21. ఈరోడ్ చివర్లో ఏముంది? (1)
22. హిందీ నటుడు పటేకర్ పేరు ముందు (2)
23. ఏడు రోజులను కలిపి అనేది (2)
24. క్రాస్ ఎగ్జామినేషన్ మొదట్లోనే ఉంటుంది (1)
26. గారడి, మిథ్య (2)
27. మట్టి పనికి పలుగు -- అవసరం (2)
28. 18,21,24 కలిపితే ప్రపంచ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేసే సంస్థ (1)
29. మధ్యలో 'ల' చేర్చితే కాగితంపై రాసేది (2)
30. లినాక - నాలిక తడబడింది (3)
32. సున్న - శూన్యం (2)
33. గురువు - శిష్యులకు తర్ఫీదు ఇచ్చేవాడు (3)
34. రాక్షసుడు - రాక్షసి పులింగం (4)
35. పేరు ముందు గౌరవంగా అనేది, మరొకటి చేర్చితే మహాకవి (1)
36. మొదట్లో లేని పదవులు (2)

సుడోకు

			1					7
	2				5	8		9
5	6	7		8		1		3
	1			5	2		7	
		6	3		7	9		
	9		6	1			3	
9		8		7		4	5	6
6		1	8				9	
4					6			

గతవారం జవాబులు

8	5	6	7	9	4	1	2	3
1	9	4	8	3	2	5	6	7
2	3	7	1	5	6	4	8	9
7	8	2	3	4	1	9	5	6
3	4	1	5	6	9	2	7	8
9	6	5	2	7	8	3	1	4
4	7	9	6	1	5	8	3	2
5	2	3	9	8	7	6	4	1
6	1	8	4	2	3	7	9	5

1 ప్ర	2 తి	జ్ఞ	✿	3 వ	డ	✿	4 మ	శ	5 కం
6 ము	క్య	✿	7 వే	డి	✿	8 నా	నో	✿	బ
ఖం	✿	9 ఆ	రు	✿	10 అ	న్న	✿	11 స	డి
✿	12 మే	డే	✿	13 చై	✿	14 కు	15 సు	మం	✿
16 బా	ధ	✿	17 కా	✿	18 మీ	ప్రే	మ	✿	19 పూ
డు	✿	20 న	య	21 నం	✿	22 మ	ణి	23 పు	రి
24 గ	25 రి	ష్టం	✿	26 ద	27 య	తో	✿	లి	✿
✿	మె	✿	28 క	నం	డి	✿	29 దా	✿	30 రా
31 శా	కా	32 హా	రం	✿	33 గ	డి	యా	34 ర	ము
35 ల	అ	లు	✿	36 క	వి	✿	37 దు	బా	రా

చీమలేంటి పడవ నడుపుతున్నాయి. మనలా ఇళ్లు కట్టుకుంటున్నాయి. బండి తోలుతున్నాయని ఆశ్చర్యంగా అనిపిస్తోంది కదూ. ఎవరో భలే ఫొటోషాపీ చేశారే అనుకోకండి ఇవి రియల్ టైమ్ ఫొటోలు. రష్యాకు చెందిన మాక్రో ఆర్ట్ ఫొటోగ్రాఫర్ ఆండ్రీ పావ్‌లోవ్ తీసిన విలక్షణ చిత్రాలు. 'యాంట్ స్టోరీస్' అనే శీర్షికతో ఇలా ఓ ఆల్బమ్ రూపొందించాడు ఆండ్రీ. పదేళ్ల క్రితం వెన్ను గాయంతో చక్రాల కుర్చీకే పరిమితమయ్యాడు ఆండ్రీ. అప్పుడు అతడి దృష్టి చీమలపై పడింది. వాటి గురించి పుస్తకాల ద్వారా ఎన్నో విషయాల్ని తెలుసుకున్నాడు. వాటి ప్రవర్తన, జీవన విధానం చూసి అభిమానిగా మారిపోయాడు. 15 కోట్ల ఏళ్లుగా మారుతున్న కాలానికి, పరిస్థితులకు అనుగుణంగా అవి మనుగడ సాగిస్తున్న విధానం ఆశ్చర్యంలోకి నెట్టింది. అప్పటి నుంచి వాటిని జాగ్రత్తగా గమనించడం, వీలైతే ఫొటోలు తీయడాన్ని ఓ వ్యాపకంగా పెట్టుకున్నాడు. ఆ హాబీనే అత్యుత్తమ మాక్రో ఆర్ట్ ఫొటోగ్రాఫర్‌గా పావ్‌లోవ్ జీవితాన్ని మలుపుతిప్పింది. చీమల బారు ఎటు వెళుతుందో, ఎందుకు వెళుతుందో అన్న సూక్ష్మమైన అంశాలపై పట్టు సాధించి అవి మార్గం పట్టే దారుల్లో కొన్ని ప్రాప్స్ (బుల్లి చెక్క బల్లు, గడియారాలు, పడవలు తదితర మినియేచర్ కళా వస్తువులు)ను స్టేజ్ చేసి కెమెరా పట్టుకుని ఓపిగ్గా అవి చేసే విన్యాసాల్ని చిత్రీకరిస్తాడు.

చీమ కథలు





వింత వృక్షాలు

కెనడాలోని 125 ఏళ్ల పైబడిన ఈ రోడోడెండ్రాన్ నిజానికి చెట్టు కాదు. ఇదో గడ్డిజాతి మొక్క

మడగాస్కర్‌లోని బావోబాబ్ వృక్షాలు భారీ కాండాలను కలిగి ఉంటాయి. వాటి నిండా నీటిని నిల్వ చేసుకుని కరవు పరిస్థితులపుడు మనగలిగేందుకు ఉపయోగించుకుంటాయి.

ఇవి మన గ్రహానికి చెందిన వాటిలా కనిపించడం లేదు కదా. ఏదో అవతార్ సినిమాలోనో లేదా మరో ఫ్యాంటసీ మూవీలోనో చూసినట్లు ఉన్నాయ్ కదూ. నిజానికి ఇలాంటి చిత్ర విచిత్రమైన వృక్షాలు ఈ భూగ్రహం మీద బోలెడు ఉన్నాయి. వీటి ప్రేరణతోనే హాలీవుడ్ చిత్రాల్లో అద్భుతమైన గ్రహాంతర వృక్షాలకు తెరపై ప్రాణం పోస్తారు. అందులోంచి కొన్ని మీ కోసం...

145వ పుట్టిన రోజును పూర్తిచేసుకున్న జపాన్‌లోని విస్టీరియా వృక్షమిది. మొత్తం అరెకరంపైనే ఇది ఉంటుంది.



యెమెన్‌లో డ్రాగన్‌బ్లడ్ వృక్షాలివి. వాటి పాలు రక్త వర్ణంలో ఉండటం వల్ల వాటికా పేరు వచ్చింది. ఈ పాలను వయోలిన్‌లకు వార్నిష్‌గా వాడతారు. పలు వ్యాధుల నివారిణిగా కూడా పనిచేస్తుంది.

Check List			
Book Number	KNLSR02B/20	Date	03/09/22
Front Cover	Yes	Back Cover	Yes
Blank Pages	No		
Missing Pages	No		
Prepared By	Mouni	Cutting By	Mouni
Scanned By	Shameera	Pages	29